మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శుక్రవారం
18-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 224
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, శుక్రవారం, తిథి : తిదియ సా.08.01 వరకు, నక్షత్రం: పుబ్బ, సా:10.57 వరకు, వర్జ్యం: తె.07.00-08.47 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.34-09.24 వరకు, రాహుకాలం: మ.10.45-12.20 వరకు

నడి రోడ్డుపై కూలిపోయిన విమానం

కౌలాలంపూర్, ఆగస్టు 17 : మలేసియా సెంట్రల్ సెలంగర్ రాష్ట్రంలోని ఓ రద్దీ రహదారిపై విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో 10 మంది దుర్మరణం చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. లంగ్‌కావి ద్వీపం నుంచి ఆరుగురు ప్రయాణికులు, ఇద్దరు పైలట్లతో ఓ చిన్న విమానం గురువారం మధ్యాహ్నం బయలుదేరింది. సుల్తాన్ అబ్దుల్ అజీజ్ షా విమానాశ్రయం

ఎంఎస్ఎంఈలపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష

రామాయపట్నం పోర్టు పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్న సీఎం

జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ మరో 40 రోజుల్లో సిద్ధం అవుతుందన్న అధికారులు

పర్యావరణ హిత విధానాలకు ఎంఎస్ఎంఈల్లో పెద్దపీట వేయాలి

సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి

వివరాలు.. 2లో

ఈ ఒప్పందం ఉన్నత విద్యలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుంది

ఉన్నత విద్యలో పేదపిల్లలకు ప్రపంచస్థాయి కోర్సులు..

ప్రఖ్యాత మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులు

కంపెనీ ఎడెక్స్‌తో సర్కార్ ఎంవోయూ

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి

విక్రమ్.. విజయవంతం

జాబిల్లికి మరింత దగ్గరగా విక్రమ్

మాడ్యులర్ నుంచి విజయవంతంగా విడిపోయిన ల్యాండర్

23న చందమామపై కాలుమోపడమే తరువాయి

శ్రీహరికోట/బెంగళూరు, ఆగస్టు17 (మనం న్యూస్): ఇస్రో చరిత్రలో మరో కీలక ఘట్టంచోటు చేసుకుంది. చంద్రుడిపై కాలుమోపేందుకు వ్యోమనౌక సిద్ధంగా ఉంది. తనకు నిర్దేశించిన మేరకు అది పయనిస్తోంది. భారత వ్యోమనౌక చంద్రయాన్ 3 గురువారం మరో కీలక ఘట్టాన్ని పూర్తి చేసుకుంది. ఈ వ్యోమనౌకలోని ప్రొపల్సన్ ..మిగతా 2లో

బీజేపీ ముందస్తు జాబితా ప్రకటన

ఎన్నికల ప్రకటనకు ముందే అభ్యర్థుల పేర్లు

మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలపై నజర్

న్యూఢిల్లీ, ఆగస్టు 17 : వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ ఏడాది చివరిలో జరగబోయే 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు సెమీఫైల్ గా మారబోతున్నాయి. అందుకే ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కేంద్రంలోని అధికార బీజేపీ గురువారం సంచలన ప్రకటన చేసింది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలల్లో పోటీచేయబోయే ఎమ్మెల్యే అభ్యర్థుల తొలి ..మిగతా 2లో

భారత నౌకాదళంలో సరికొత్త యుద్ధనౌక

తీర రక్షణకు ఐఎన్ఎస్ వింధ్యగిరిని ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

కోల్‌కతా, ఆగస్టు 17 : భారత నౌకాదళంలో సేవలందించనున్న సరికొత్త యుద్ధనౌక 'ఐఎన్ఎస్ వింధ్యగిరి'ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి కోల్‌కతాలోని హుగ్లీ నది ఒడ్డునున్న గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్‌ను (జీఆర్ఎస్ఈ) సందర్శించారు. ఈ సందర్భంగా అధునాతన స్టెల్త్ యుద్ధ నౌకను నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు. 'వింధ్యగిరి' కర్ణాటక ..మిగతా 2లో

ఇసుక దోపిడీతో కోట్లు మాయం

సీఎం జగన్‌కు అల్టిమేటం జారీ

జెపి వెంచర్స్ ఎక్కడో చెప్పాలి

ఆర్టీసీ బస్సులో చంద్రబాబు ప్రయాణం..

మహిళలతో చంద్రబాబు మాటామంతీ

కోనసీమ, ఆగస్టు 17 (మనం న్యూస్): సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అల్టిమేటం జారీ చేశారు. 24 గంటల్లో జేపీ వెంచర్‌పై ముఖ్యమంత్రి జగన్ సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆలమూరు మండలం ..మిగతా 2లో

అమ్మ ఒడి.. నాన్న ఒడి కాదు స్కూళ్లను నిర్మించండి

జగన్ సర్కారుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహం

విశాఖపట్నం, ఆగస్టు 17 (మనం న్యూస్): రాష్ట్రంలో జనాభాకు సరిపడే స్కూల్స్ కట్టలేదని.. జగన్‌కు ప్రచార పిచ్చి ఎక్కువైందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విరుచుకుపడ్డారు. నగరంలో జనసేన జనవాణి కార్యక్ర మంలో పవన్ మాట్లాడుతూ.. అరకులోని స్కూల్స్‌లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. అమ్మ ఒడి.. నాన్న ఒడి అంటున్నారని... స్కూల్స్‌లో మౌలిక సదుపాయాలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సాలూరు నుంచి పిల్లలు వచ్చి వారి కష్టాలను చెప్పారని.. చాలా బాధగా అనిపించిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్కూల్‌కు పై కప్పులు లేకపోవడం దారుణమన్నారు. ఎస్సీ, ఎస్టీ నాయ కులు కూడా ..మిగతా 5లో



సిమ్ కార్డ్ డీలర్లకు కొత్త రూల్స్..

అతిక్రమిస్తే రూ.10 లక్షలు జరిమానా!

కేంద్ర టెలికాం మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, ఆగస్టు 17 : ఆధునిక కాలంలో సిమ్ కార్డులతో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు మోడీ ప్రభుత్వం సిమ్ డీలర్లకు పోలీసు వెరిఫికేషన్ను తప్పనిసరి చేసింది, దీనితో పాటు బల్క్ కనెక్షన్లను కూడా నిలిపివేసింది. ఇప్పుడు డీలర్లందరికి పోలీసు వెరిఫికేషన్ అండ్ బయోమెట్రిక్ వెరిఫికేషన్ తప్పనిసరి అని కేంద్ర టెలికాం మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ ..మిగతా 2లో

గంగవరం పోర్టు వద్ద ఉద్రిక్తత

పోలీసులు-కార్మికుల మధ్య తోపులాట..

తొలగించిన పోర్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

కనీస వేతనం రూ.36వేలు చెల్లించాలని కార్మిక సంఘాల డిమాండ్

కార్మికుల ఆందోళనతో దిగివచ్చిన యాజమాన్యం

కొన్ని డిమాండ్లకు తక్షణం ఆమోదిస్తూ ప్రకటన

వివరాలు.. 5లో

గ్రూప్-1 ఫలితాలు విడుదల

త్వరలో గ్రూప్-1, 2 నోటిఫికేషన్లు

గౌతమ్ సవాంగ్

అమరావతి, ఆగస్టు 17 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 తుది ఫలితాలు విడుదల య్యాయి. ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ గురువారం సాయంత్రం ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్వ్యూల అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితాను ఏపీపీఎస్సీ వెల్లడించింది. మొత్తం 111 గ్రూప్-1 ఉద్యోగాలకు గాను ..మిగతా 2లో

మంచిమాట

వంద సమస్యలు
వేధిస్తున్న గుండె ధైర్యం
అనే ఒకే ఒక్క ఆయుధం
అన్నింటికీ సమాధానం
చెప్పగలదు.

శుభోదయం

2024 తర్వాత టీడీపీ కనుమరుగు



టీడీపీ అంటే తెలుగు ద్రోహుల పార్టీ

ఎన్ని చేసినా చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు

ఎంపీ విజయసాయిరెడ్డి

బాపట్ల, ఆగస్టు 17 (మనం న్యూస్): క్షేత్రస్థాయిలో వైఎస్సార్సీపీకి పూర్తి బలం ఉందని, గత ఎన్నికల్లో సాధించిన సీట్ల కంటే ఎక్కువ గెలుస్తామని వైఎస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ..మిగతా 2లో

భక్తులకు కర్రల పంపిణీ..

ట్రోల్స్‌పై స్పందించిన టిటిడి ఛైర్మన్

తిరుమల, ఆగస్టు 17 (మనం న్యూస్): తిరుమలలో మరో చిరుత బోనులో చిక్కిన ప్రదేశాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ధర్మారెడ్డి పరిశీలించారు. బోనులో చిక్కిన మగ చిరుతకు దాదాపు ఐదేళ్ల వయస్సు ..మిగతా 2లో

నడి రోడ్డుపై కూలిపోయిన విమానం..

(మొదటిపేజీ తరువాయి)

వైపు ప్రయాణం సాగిస్తుండగా అందులో సమస్య తలెత్తింది. దాంతో విమానం గాల్లో అస్తవ్యస్తంగా గింగిరాలు తిరిగింది. రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు ఏం జరుగుతుందోనని చూస్తుండగానే అది నేల కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది మరణించినట్లు పోలీసులు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి, మరో ద్విచక్ర వాహనదారుడు కూడా చనిపోయారని వెల్లడించారు. మృతుల్లో సెంట్రల్ పహాంగ్ రాష్ట్రానికి చెందిన చట్టసభ్యుడు జోహారీ హరున్ ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ ప్రమాద దృశ్యాలు ఓ వాహనం డ్యాష్‌బోర్డు కెమెరాలో నిక్షిప్తమయ్యాయి. వాటిని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో వైరల్‌గా మారాయి. ప్రమాద సమయంలో రోడ్డుపై భారీగా అగ్ని వెలువడి, పరిసరాలను నల్లని పొగ కమ్మేసింది. ప్రమాదంపై మలేసియా ఎయిర్‌ఫోర్స్ మాజీ సభ్యుడు మహమ్మద్ శ్యామీ మహమ్మద్ హషీమ్ మాట్లాడుతూ విమానం అస్థిరంగా ప్రయాణించడం తాను చూశానని చెప్పారు. కొద్ది సేపటి తర్వాత ఆ ప్రాంతంలో భారీ శబ్దం వెలువడిందని ఆయన పేర్కొన్నారు. వెంటనే ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి చూడగా.. విమానం శకలాలు, ఓ మృతదేహం కాలుతూ కనిపించిందన్నారు.

బీజేపీ ముందస్తు జాబితా ప్రకటన

(మొదటిపేజీ తరువాయి)

జాబితాను ప్రకటించింది. భారత ఎన్నికల సంఘం ఎన్నికల సంఘం ఎన్నికల తేదీలు ప్రకటించక ముందే కాషాయపార్టీ ఈ విధంగా అభ్యర్థులను ప్రకటించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీలో మొత్తం 90 స్థానాలు ఉండగా తొలి జాబితాలో 21 మంది అభ్యర్థుల పేర్లను బీజేపీ ప్రకటించింది. ఇక మధ్యప్రదేశ్ శాసనసభలో 230 స్థానాలుండగా మొదటి విడతలో 39 మంది అభ్యర్థుల పేర్లను వెల్లడించింది. ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం ముగిసిన మరుసటి రోజే ఈ ప్రకటన రావడం గమనార్హం. కాగా.. బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహాలను సిద్ధం చేస్తుందనే విషయం తెలిసిందే. షెడ్యూల్‌కు ముందే అభ్యర్థుల ప్రకటన విషయంలో బీజేపీ పక్కా వ్యూహంతో వ్యవహరించినట్టు తెలుస్తోంది. ముందే అభ్యర్థులను ఖరారు చేయడం ద్వారా కేడర్‌లో అసంతృప్తులను గుర్తించి బుజ్జగించొచ్చని బీజేపీ అధిష్ఠానం భావించిందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అసంతృప్తులకు సంబంధించిన వివాదాలు ఏమైనా ఉన్న సద్దుమణిగేలా చేయొచ్చని ఆ పార్టీ ఆలోచించినట్టు తెలుస్తోంది. కాగా ఈ ఏడాది కర్ణాటక ఎన్నికల తర్వాత దేశవ్యాప్తంగా రాజకీయ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఈ ఏడాది చివరిలో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్‌తోపాటు రాజస్థాన్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, తెలంగాణల్లో విపక్షాలు అధికారంలో ఉన్నాయి. కాబట్టి వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని కాషాయదళం భావిస్తోంది.

సిమ్ కార్డ్ డీలర్లకు కొత్త రూల్స్..

(మొదటిపేజీ తరువాయి)

నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 10 లక్షల జరిమానా విధిస్తామని కూడా ప్రకటించారు. సంచార్ సాథి పోర్టలను ప్రారంభించినప్పటి నుంచి సుమారు 52 లక్షల మోసపూరిత కనెక్షన్లను ప్రభుత్వం గుర్తించి వాటిని డీయాక్టివేట్ చేసినట్లు వైష్ణవ్ వెల్లడించారు. మొబైల్ సిమ్ కార్డులను విక్రయిస్తున్న 67,000 మంది డీలర్లను ప్రభుత్వం బ్లాక్లిస్ట్ చేసిందని.. 2023 మే నుంచి 300 మంది సిమ్ కార్డ్ డీలర్లపై ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు కూడా మంత్రి తెలిపారు. గతంలో ప్రజలు సిమ్ కార్డులను విరివిగా కొనుగోలు చేశారని, ఆ విధానానికి స్వస్తి పలకాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ.. మేము మోసపూరిత కాల్లను ఆపడంలో సహాయపడే సరైన బిజినెస్ కనెక్షన్ నిబంధనను తీసుకురానున్నట్లు వెల్లడించారు. నివేదికల ప్రకారం.. 10 లక్షల మంది సిమ్ డీలర్లు ఉన్నారని, వారికి పోలీస్ వెరిఫికేషన్ కోసం తగిన సమయం ఇస్తామని వైష్ణవ్ చెప్పారు. టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్మెంట్ కూడా బల్క్ కనెక్షన్ల సదుపాయాన్ని నిలిపివేసిందని, బదులుగా బిజినెస్ కనెక్షన్ అనే కొత్త కాన్సెప్ట్ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మోసపూరిత కాల్స్ పూర్తిగా అరికట్టడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

భారత నౌకాదళంలో సరికొత్త యుద్ధనౌక

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలోని ఓ పర్వత శ్రేణి పేరు. 'ప్రాజెక్ట్ 17ఎ'లో భాగంగా రూపొందించిన ఆరో యుద్ధనౌక ఇది. ఇదే పేరుతో గతంలో ఉన్న యుద్ధనౌక 31 ఏళ్లపాటు సేవలందించింది. 2012 దాకా అది పలు క్లిష్టతరమైన ఆపరేషన్లలో పాల్గొని సత్తా చాటింది. భారత అమ్ముల పొదిలోకి చేరనున్న అత్యాధునిక నౌక 'ఐఎన్ఎస్ వింధ్యగిరి'లో సరికొత్త గ్యాడ్జెట్లను అమర్చనున్నారు. దీనిని నౌకాదళానికి అప్పగించే ముందు విస్తృత స్థాయిలో.. వివిధ రకాలుగా పరీక్షించి చూస్తామని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. కాగా.. 'పీ17ఎ' నౌకల స్నీ గైడెడ్ మిస్సైల్ సామర్థ్యం కలిగి ఉన్నాయి. ఒక్కో నౌక పొడవు 149 మీటర్లు ఉంటుంది. 6,670 బరువుతో.. ఇవి 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలవని ఓ అధికారి తెలిపారు. ఇవి శివాలిక్ క్లాస్ ప్రాజెక్ట్ 17 యుద్ధనౌకల కంటే మెరుగైనవని చెప్పారు. అధునాతన ఆయుధాలు, సెన్సార్లు, ప్లాట్ఫామ్ మేనేజ్మెంట్ సిస్టమ్లు వీటిలో పొందుపరిచినట్లు వెల్లడించారు. భూమి, ఆకాశం, నీటి లోపల నుంచి ఎదురయ్యే సవాళ్లకు ఇవి దీటుగా బదులిస్తాయని రక్షణశాఖ తెలిపింది.

ఎంఎస్ఎంఈలపై ప్రత్యేక దృష్టి

అమరావతి, ఆగస్టు 17 (మనం న్యూస్): ఎంఎస్ఎంఈలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈల ఉత్పత్తులకు మార్కెటింగ్, వినూత్న ఉత్పాదనలు, సాంకేతిక పరిజ్ఞానం బదిలీపై దృష్టి పెట్టాలన్నారు. ఎంఎస్ఎంఈలను క్లస్టర్లగా విభజిస్తే మౌలిక సదుపాయాల వృద్ధి వంటి అంశాలపై దృష్టి పెట్టేందుకు వీలు ఉంటుంది. హ్యాండ్‌లూమ్స్, గ్రానైట్ రంగాల్లో ఎంఎస్ఎంఈలను క్లస్టర్లుగా విభజించాలి. పర్యావరణ హిత విధానాలకు ఎంఎస్ఎంఈల్లో పెద్దపీట వేయాలని సీఎం జగన్ అన్నారు. కొత్తగా నిర్మిస్తున్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్షించారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనుల పురోగతిని సీఎంకు అధికారులు వివరించారు. రామాయపట్నం పోర్టులో సౌత్‌బ్రేక్ వాటర్, నార్త్ బ్రేక్ వాటర్ పనులు దాదాపుగా పూర్తి అయినట్లు తెలిపారు. రామాయపట్నం పోర్టు మొత్తం నిర్మాణ వ్యయం అంచనా రూ. 3,736 కోట్లు. తొలిదశలో నిర్మిస్తున్న ఉప్పాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలపై సీఎం సమీక్షించారు. రామాయపట్నం పోర్టు పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్న సీఎం. ఇప్పటికే సౌత్ బ్రేక్ వాటర్, నార్త్ బ్రేక్‌వాటర్ పనులు దాదాపుగా పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. సెప్టెంబరుకల్లా డ్రెడ్జింగ్, రెక్లిమేషన్ పనులు పూర్తవుతాయన్నారు. రామాయపట్నం తొలిదశలో నాలుగు బెర్తులు ఏర్పాటు, తద్వారా ఏడాదికి 34 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో రవాణా లక్ష్యమని వివరించారు. అంతిమంగా రామాయపట్నంలో 19 బెర్తులు, 138 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో రవాణా లక్ష్యంగా నిర్మాణం కానున్న పోర్టు అన్నారు. రామాయపట్నం పోర్టు అన్నిదశలలో కలిపి మొత్తం నిర్మాణ వ్యయం అంచనా రూ. 3,736 కోట్లు ఖర్చు. మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను వివరించారు. 115 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో రవాణా సామర్థ్యంతో నిర్మాణం కానున్న మచిలీపట్నం పోర్టు. మచిలీపట్నం పోర్టు అన్ని దశలలో కలిపి మొత్తం నిర్మాణ ఖర్చు రూ.5,155 కోట్లు. ప్రస్తుతం పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. నార్త్ బ్రేక్ వాటర్, సౌత్ బ్రేక్ వాటర్ పనులు కొనసాగుతున్నాయన్న అధికారులు.గ్రౌండ్ ఇంప్రూవ్‌మెంట్ పనులు కూడా కొనసాగుతున్నాయన్నారు. శ్రీకాకుళం జిల్లా మూలపేటలో పోర్టు నిర్మాణ పనుల ప్రగతిని వివరించిన అధికారులు. సౌత్ బ్రేకింగ్ వాటర్ పనులు ప్రారంభమయ్యామన్న అధికారులు, మూలపేట పోర్టులో తొలిదశ కింద 4 బెర్తులు ఏర్పాటు జరుగుతోంది. ఏడాదికి 83 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో రవాణా సామర్థ్యం అంచనా వేసారు. మూలపేట పోర్టు అన్ని దశలలో కలిపి మొత్తం నిర్మాణ వ్యయం రూ.4,361 కోట్లు.కాకినాడ గేట్‌వే పోర్టు లిమిటెడ్ నిర్మాణ పనుల ప్రగతిని సీఎంకు అధికారులు వివరించారు. మొదటి దశలోనే మంచినీళ్లపేట ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం. రెండోదశలో బుడగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం, ఓడరేవు, బియ్యపుతిప్పలో పిషింగ్ హార్బర్ల నిర్మాణం.మొత్తంగా 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం.ఫిష్ ల్యాండ్ సెంటర్లుఇవికాక నెల్లూరు జిల్లా నేలటూరులో జెట్టి నిర్మాణం, భీమిలి, అనకాపల్లి జిల్లా రాజయ్యపేట, విజయనగరం జిల్లా చింతపల్లి, తిరుపతి జిల్లా రాయదరువు, అనకాపల్లి జిల్లా దొండవాక, కాకినాడ జిల్లా ఉప్పులంకలో ఫిష్‌ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటుపైనా సమీక్షించారు. వినూత్న ఉత్పాదనలు, సాంకేతిక పరిజ్ఞానం బదిలీపై దృష్టిపెట్టాలన్నారు.

ఈ ఒప్పందం ఉన్నత విద్యలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుంది

అమరావతి, ఆగస్టు 17 (మనం న్యూస్): విద్యారంగంలో మరో విప్లవాత్మక మార్పునకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ఇక నుంచి ఉన్నతవిద్యలో ప్రపంచస్థాయి కోర్సులు.. అదీ అత్యుత్తమ యూనివర్సిటీల సర్టిఫికెట్ కోర్సులు ఉచితంగా అందించబోతోంది ప్రభుత్వం. ఇందుకోసం ప్రఖ్యాత సంస్థ ఎడెక్స్‌తో ఎంవోయూ కుదర్చుకుంది. ప్రఖ్యాత మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కంపెనీ (ఎంఓఓసి) ఎడెక్స్‌తో సర్కార్ ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎడెక్స్ సీఈవో, 'పద్మశ్రీ' అనంత్ అగర్వాల్ ఈ ఒప్పందంపై స్వయంగా సంతకం చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా.. హార్వర్డ్, ఎంఐటీ, ఆక్స్‌ఫర్డ్, క్రేంబ్రిడ్జి సహా పలు ప్రపంచ అత్యుత్తమ వర్శిటీల నుంచి సంయుక్త సర్టిఫికెట్లను విద్యార్థులకు అందిస్తారు. సీఎం జగన్ మాట్లాడుతూ.. ఈ ఒప్పందం ఉన్నత విద్యలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని సీఎం వైఎస్ జగన్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. నిరుపేద విద్యార్థులకు ఈ ఒప్పందం కారణంగా మరింత మేలు జరుగుతుంది. ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థికి ప్రపంచప్రఖ్యాత యూనివర్శిటీల కోర్సులను నేర్చుకునే అవకాశం ఉంటుంది. కోర్సులు చేసిన విద్యార్థులకు హార్వర్డ్, ఎంఐటీ, క్రేంబ్రిడ్జి, ఆక్స్‌ఫర్డ్ లాంటి యూనివర్శిటీలతో ఎడెక్స్ సంయుక్త సర్టిఫికేషన్ విద్యార్థులకు లభిస్తుంది. శాస్త్ర, సాంకేతిక, సామాజిక, సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన వివిధ రకాల సబ్జెక్టులు, ఈ ఒప్పందం ద్వారా అందుబాటులోకి వస్తాయి. మన దేశంలో లభ్యంకాని ఎన్నోకోర్సులను కూడా నేర్చుకునే అవకాశం వస్తుంది. ఇంజినీరింగ్, మెడిసిన్ లాంటి కోర్సులే కాదు, ఆర్ట్స్, కామర్స్‌లో పలురకాల సబ్జెక్టులకు చెందిన కోర్సులు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి. అంతిమంగా మంచి ఉపాధి, ఉద్యోగావకాశాలు రాష్ట్ర విద్యార్థులకు దక్కాలి అని సీఎం జగన్ ఆకాంక్షించారు. ఇదిలా ఉంటే.. సీఎం జగన్ అధికారం చేపట్టాక పేద విద్యార్థులకు సంక్షేమ పథకాల ద్వారా అండగా, ఆసరాగా నిలవడంతో పాటు.. విద్యారంగానికి సంబంధించిన ఎన్నో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చారు. ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా ఏపీ విద్యార్థులను తీర్చిదిద్దాలనే ఆయన ధృడ సంకల్పం.. ఇవాళ ఈ ఒప్పందంతో మరో అడుగు ముందుకు వేసినట్లయ్యింది.

'విక్రమ్' విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ 'విక్రమ్' విజయవంతంగా విడిపోయింది. దీంతో చంద్రుడి ఉపరితలంపై దిగే చరిత్రాత్మక ఘట్టానికి సిద్ధమైంది. ప్రొపల్సన్ మాడ్యూల్ నుంచి విజయవంతంగా విడిపోయిన తరువాత ల్యాండ్ మాడ్యూల్ పంపిన సందేశాన్ని బెంగళూరులోని ఐఎస్‌టీఆర్‌ఎసీ కేంద్రం అందుకొంది. 'థ్యాంక్స్ ఫర్ ది రైడ్, మేట్' అని ల్యాండర్ మెసేజ్ పంపినట్టు ఇస్రో ట్విటర్‌లో ప్రకటించింది. ఈ పక్రియ పూర్తవడంతో ఇక నుంచి ల్యాండర్ మాడ్యూల్ జాబిల్లిని సొంతంగా చుట్టేస్తుంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు డీ ఆర్బిట్ 1 పక్రియ చేపట్టనున్నట్టు ఇస్రో తెలిపింది. ఆ తర్వాత 20న మరోసారి డీ ఆర్బిట్ 2 పక్రియ చేపడతారు. ఈ పక్రియలతో ల్యాండర్ వేగాన్ని క్రమంగా తగ్గిస్తారు. ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధ్రువానికి చేరువలో సుమారు 70 డిగ్రీల దక్షిణ అక్షాంశం వద్ద దిగేలా నిర్దేశిరచారు. ల్యాండర్ మాడ్యూల్ వేరు అయిన తరువాత అతికీలకమైన పరిణామం చోటు చేసుకోనున్నది. వ్యోమనౌక వేగాన్ని తగ్గించే పక్రియను ఇస్రో చేపట్టనున్నది. చంద్రుడికి అతి దగ్గరి ప్రదేశమైన పెరిలూన్ అంటే చంద్రుడి ఉపరితలం నుంచి 30 కి.మీ దూరం, అపోలూన్ చంద్రుడి ఉపరితలం నుంచి 100 కిమీ దూరం కక్షలోకి ప్రవేశ పెడతారు. జాబిల్లిని తాకే సమయంలో ల్యాండర్ నిలుపు వేగం సెకనుకు 2 మీటర్లు, హారిజాంటల్ వేగం సెకనుకు 0.5 మీటర్ల కన్నా తక్కువగా ఉండేలా చూసుకోనున్నారు. రోవైపు ప్రొపల్సన్ మాడ్యూల్ ప్రస్తుత కక్ష లోనే కొన్ని నెలలు, సంవత్సరాల పాటు తన ప్రయాణాన్ని కొనసాగించనుందని ఇస్రో వెల్లడించింది. ప్రొపల్సన్ మాడ్యూల్ భూమి వాతావరణం స్పెక్ట్రోస్కోపిక్ అధ్యయనం చేస్తుందని ఇస్రో వివరించింది. అంటే కాంతి, ఇతర రేడియో ధార్మిక కిరణాలను బయటకు పంపడం, వాటిని లోపలికి తీసుకోవడం గురించి అధ్యయనం చేస్తుంది. గాజుపట్టకం లోపలికి కాంతి వెళ్లడం, మళ్లీ దాని నుంచి బయటకు రావడాన్ని ఉదాహరణగా చెప్పవచ్చు. భూమిపై మేఘాల నుంచి పోలరైజేషన్‌లో వైవిధ్యాలను కూడా పరిశీలిస్తుందని ఇస్రో తెలిపింది. ప్రజలు నివసించడానికి అనువైన పరిస్థితులు సౌర మండలానికి వెలుపల ఉన్న నక్షత్రం చుట్టూ తిరిగే గ్రహంలో ఉన్నాయేమో కూడా పరిశీలిస్తుందని ఇస్రో వివరించింది. చంద్రయాన్ 3ని జులై 14న ఎల్‌వీఎం 3 ఎం 4 రాకెట్ ద్వారా ఇస్రో విజయవంతంగా భూకక్షలో ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిందే. మరుసటి రోజు తొలిసారి దీని కక్షను పెంచారు. ఇలా 18 రోజుల వ్యవధిలో దశల వారీగా అయిదుసార్లు కక్షను పొడిగించారు. 5వ భూకక్ష పూర్తయిన అనంతరం జాబిల్లి దిశగా ప్రయాణానికి గాను ఆగస్టు 1న 'ట్రాన్స్ లూనార్ కక్ష'లోకి ప్రవేశ పెట్టారు. అక్కడి నుంచి ఆగస్టు 5న విజయవంతంగా చంద్రుడి కక్షలోకి చేర్చారు. క్రమంగా కక్షలను తగ్గిస్తూ జాబిల్లికి చేరువ చేశారు. బుధవారమే చంద్రయాన్ 3 చివరి దశ కక్షలోకి ప్రవేశించగా, గురువారం ప్రొపల్సన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ విడిపోయింది. అంతా సజావుగా సాగితే ఈనెల 23న సాయంత్రం 5.47 గంటల సమయంలో ల్యాండర్ చంద్రుడిపై అడుగుపెట్టనుందని ఇస్రో వెల్లడించింది. స్పేస్‌క్రాఫ్ట్ నుంచి విక్రమ్ విడిపోయిన నేపథ్యంలో గురువారం ఇస్రో తన సోషల్ మీడియా అకౌంట్‌లో ఈ విషయాన్ని పోస్టు చేసింది. నేడు సాయంత్రం నాలుగు గంటలకు ల్యాండర్ విక్రమ్.. చంద్రుడి ఉపరితలానికి మరింత చేరువకానున్నట్లు వెల్లడించింది. చంద్రయాన్3 చివరి లూనార్ కక్ష్య తగ్గింపు విజయవంతం అవడంపై ఇస్రో మాజీ చైర్మన్ కె.శివన్ సంతోషం వ్యక్తం చేశారు. చంద్రయాన్2 ప్రయోగం సమయంలో ఆయన ఇస్రో చైర్మన్‌గా వ్యవహరించారు. ఆగస్టు 23న చంద్రయాన్3 చంద్రుడి ఉపరితలాన్ని తాకే గొప్ప క్షణం కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నానని శివన్ పేర్కొన్నారు. గతంలో ప్రయోగించిన చంద్రయాన్2 కూడా ఈ పక్రియలన్నీ విజయవంతంగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. గతంలో ఎదుర్కొన్న వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకొని ఈసారి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. చంద్రయాన్3 కచ్చితంగా విజయవంతం అవుతుందని ఆకాంక్షించారు.

గ్రూప్-1 ఫలితాలు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

259 మందిని ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. వీరిలో 39 మందిని స్పోర్ట్స్ కోటాలో ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులకు ఆగస్టు 2 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 16 విభాగాల్లో 110 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేశారు. స్పోర్ట్స్ కోటాలో ఒక పోస్టు నియామకంపై త్వరలో ప్రకటిస్తామని ఏపీపీఎస్సీ ఛైర్మన్ తెలిపారు. గ్రూప్-1లో తొలి 3ర్యాంకులు మహిళలే సాధించారు.

గ్రూప్-1లో టాప్ 5 ర్యాంకర్లు వీరే..

మొదటి ర్యాంకు - భానుశ్రీ లక్ష్మీ అన్నపూర్ణ ప్రత్యూష
రెండో ర్యాంకు - భూమిరెడ్డి భవాని
మూడో ర్యాంకు - కంబాలకుంట లక్ష్మీ ప్రసన్న
నాలుగో ర్యాంకు - ప్రవీణ్ కుమార్‌రెడ్డి
ఐదో ర్యాంకు - భాను ప్రకాష్ రెడ్డి

త్వరలో గ్రూప్-1, 2 నోటిఫికేషన్లు

త్వరలో గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ తెలిపారు. మొత్తం 1,199 ఉద్యోగాల భర్తీని చేపడతామని చెప్పారు. సెప్టెంబర్‌లోపు గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. గ్రూప్-1 కింద 100, గ్రూప్-2 కింద 1000 పోస్టులు భర్తీ చేస్తామన్నారు. అలాగే గ్రూప్స్ పరీక్షల సిలబస్‌లో మార్పులు చేయనున్నట్లు చెప్పారు. యూపీఎస్సీ విధానంలో ఏపీపీఎస్సీ నియామక ప్రక్రియ ఉంటుందన్నారు. అయితే, ఉద్యోగ నియామకాలపై వదంతులు నమ్మొద్దని గౌతమ్ సవాంగ్ అభ్యర్థులకు సూచించారు.

ఇసుక దోపిడీతో కోట్లు మాయం

(మొదటిపేజీ తరువాయి)

జొన్నాడలో ఇసుక కొండలను చంద్రబాబు పరిశీలించారు. ఇసుక మేటలు వద్ద చంద్రబాబు సెల్ఫీ చాలెంజ్ విసిరారు. 10వేల టన్నులు ఇసుక వెళుతుంది. ఏడాది రూ.228 కోట్లు. జేపీ వెంచర్స్ ఎక్కడ ఉంది. దోపిడీకి నిదర్శనం ఇదే. గోదావరిలో ఒకప్పుడు మత్స్యకారులు ఇసుక తవ్వేవారు. 40లక్షల భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టారు. టీడీపీ హయాంలో ఇసుక ఉచితంగా ఇచ్చాం. 24 గంటల్లో జేపీ వెంచర్‌పై ముఖ్యమంత్రి జగన్ సమాదానం చెప్పాలన్నారు. కోనసీమ జిల్లా పర్యటనలో ఉన్న చంద్రబాబు ఆర్టీసీ బస్సు ఎక్కారు. మహిళల పక్కనే కూర్చొని వారితో కాసేపు మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరులో ఏపీఎస్ఆర్టీసీ బస్సులో చంద్రబాబు నాయుడు ప్రయాణం చేశారు. 'భవిష్యత్‌కు గ్యారెంటీ' ప్రచార కార్యక్రమంలో భాగంగా బస్సులో ప్రయాణించి మహిళలతో మాట్లాడారు. ఇందులో భాగంగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ప్రభుత్వ పన్నులపై మహిళలు తమ అవేదన వ్యక్తం చేశారు. మహిళలు స్పందిస్తూ.. కరెంటు బిల్లులు వేలల్లో వస్తున్నాయని, తీవ్రమైన భారంగా మారాయని చెప్పారు. టీడీపీ గతంలో ప్రకటించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీపై వీరు హర్షం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రకటించిన మహా శక్తి పథకం లబ్ది గురించి చంద్రబాబు నాయుడు మహిళలకు వివరించారు.

మ్యూజియం పేరు మార్పుతో రగడ

- నెహ్రూ పేరుతో కాదు.. కృషితో ప్రసిద్ధి చెందారు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, ఆగస్టు 17 : నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ పేరును మార్చడంపై కాంగ్రెస్ మండిపడింది. మోదీ సర్కారుపై తీవ్ర విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. 'నెహ్రూ తాను చేసిన కృషితో ప్రసిద్ధి చెందారు. ఆయన పేరు వల్ల కాదు' అని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నెహ్రూ మెమోరియల్ మ్యూజియంకి కొత్తగా ప్రధానమంత్రి మ్యూజియం అండ్ లైబ్రరీగా నామకరణం చేసిన విషయం తెలిసిందే. దీంతో కాంగ్రెస్ నేతలు కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ ఘాటుగా స్పందిస్తూ.. ''ప్రధాని మోదీకి చాలా భయాలు, అభద్రతా భావాలు ఉన్నాయి. తొలి ప్రధానిగా దేశానికి ఎంతో సేవ చేసిన నెహ్రూ వారసత్వాన్ని నాశనం చేయడమే భాజపా అజెండాగా పెట్టుకుంది. ప్రధాని మోదీ ఎన్‌ను పీగా మార్చారు. పీ అంటే చిన్నతనం'' అని విమర్శించారు. పేరు మార్చడంపై మరో కాంగ్రెస్ నేత శశిథరూర్ కూడా స్పందించారు. 'ఇతర ప్రధానులకు స్థానం కల్పించేందుకు భారత తొలి ప్రధాని పేరును తీసివేయడం చాలా చిన్న పని. అయినా ఫర్వా లేదు, దీనిని నెహ్రూ మెమోరియల్ ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీగా పిలుచుకోవచ్చు' అని అన్నారు. కాంగ్రెస్ నేతల ఆరోపణలను భాజపా తోసిపుచ్చింది. జవహర్లాల్ నెహ్రూ నుంచి నరేంద్ర మోదీ వరకు ఎంతో మంది ప్రధానమంత్రులు చేసిన సేవలు, వారు ఎదుర్కొన్న సవాళ్లకు సంబంధించిన అన్ని విషయాలను ఈ మ్యూజియం తెలియజేస్తుందని వివరించింది.

భక్తులకు కర్రల పంపిణీ..

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుందని తెలిపారు. మరోవైపు, అలిపిరి నడక మార్గంలో భక్తులకు కర్రల పంపిణీపై సోషల్ మీడియాలో వస్తున్న ట్రోల్స్‌ను ఛైర్మన్ భూమన ఖండించారు. అటవీశాఖ అధికారుల సూచన మేరకే కర్రలు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. కర్రలు ఇచ్చి టిటిడి బాధ్యతలను తప్పించుకుంటుందని ట్రోల్స్ చేయడం సమంజసం కాదన్నారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆపరేషన్ చిరుతను కొనసాగిస్తామని, మరిన్ని చిరుతలు బంధించేలా కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు.

ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ.. 'ఎస్వీ జూ పార్కు నుంచి చిరుతలు తెచ్చి వదులుతున్నామంటున్నారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఈ తప్పుడు ప్రచారాలను ఖండిస్తున్నాం. చిరుత సంచారంపై నిఘా కోసం కెమెరాలు ఏర్పాటు చేశాం. ఎలుగుబంట్ల సంచారంపై డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెట్టామని చెప్పారు.

2024 తర్వాత టీడీపీ కనుమరుగు

(మొదటిపేజీ తరువాయి)

విజయసాయిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 51శాతానికి పైగా ప్రజలందరూ వైఎస్సార్సీపీ వైపే ఉన్నారు. 151 సీట్లకు ఒక్క సీటు కూడా తగ్గదు. సీఎం జగన్ సంక్షేమ పాలననే ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు ప్రతీ పార్టీతో పొ

సర్వేలపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- బి.ఎల్.ఓ.లు ఈ నెల 21లోపు వందశాతం ఎస్.ఎస్.ఆర్-2024 సర్వే పూర్తిచేయాలి
- ఎన్నికల కమిషన్ రేషియో ప్రకారం యువ ఓటర్ల నమోదు పూర్తిచేయాలి : జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, ఆగష్టు 17, మనం న్యూస్ : బి.ఎల్.ఓ.లు తమ విధుల్లో అధిక ప్రాధాన్యత ఎన్నికల విధులకు ఇవ్వాలని , ఈ నెల 21లోపు వందశాతం ప్రత్యేక ఓటర్ల సవరణ - 2024 సర్వే పూర్తి చేయాలని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణా రెడ్డి అన్నారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల తో, ఇఆర్ఓ, ఎ ఇ ఆర్ ఓ లతో ప్రత్యేక ఓటర్ల సవరణ - 2024 పై నాల్గవసారి సమావేశమయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బి.ఎల్.ఓ. లు ప్రత్యేక ఓటర్ల సవరణ - 2024 మేరకు వారి పరిధిలో ప్రతి ఇంటిని సమగ్ర ఓటరు సర్వే చేపట్టాలని, జిల్లాలోని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి (ఎలక్టరోల్ రిజిస్ట్రేషన్ అధికారి) ప్రతిరోజు సమీక్ష నిర్వహించాలని అన్నారు. ఈనెల 21 నాటికి ఎన్నికల కమిషన్ సూచనల మేరకు సర్వే పూర్తిచేయాలని అన్నారు. బి ఎల్ ఓ ల పర్యటన సమయం బి ఎల్ ఎ లకు తెలియజేయాలని అన్నారు. ప్రత్యేక ఓటర్ల సవరణ - 2024 సర్వే చేపట్టి ఫ్రీ అండ్ ఫేర్ ఓటర్ల జాబితా లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. జిల్లాలో 7 నియోజక వర్గాల్లో ఆన్ లైన్ నమోదు ప్రకారం 6,68,526 గృహాలకు గానూ 4,92,681 కుటుం బాలు సర్వే పూర్తీ అయ్యాయని, మాన్యువల్‌గా సేకరించినవి కూడా నమోదు చేయాలని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు వ్రాతపూర్వకంగా అందించిన పిర్యాదులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి , చర్యలు చేపట్టాలని అన్నారు. ఇ ఆర్ ఓ లు బి ఎల్ ఓ వారిగా సర్వే చేస్తున్న శాతాన్ని పరిశీలించి అలసత్వం వున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. బిఎల్ఓల యాప్ పనిచేయడం లేదని సాకులు వద్దని, తప్పనిసరి మాన్యువల్‌గా ఫారమ్స్ సేకరించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ కొత్త యువ ఓటర్లు నమోదు చేయాలని సూచించిన మేరకు కాలేజీల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి జిల్లాలో తేడా వున్న 0.8 శాతం పూర్తిచేయాలని సూచించారు. ఈ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నగరపాలక కమిషనర్ హరిత, డి ఆర్ ఓ కోదండ రామిరెడ్డి ,ఇఆర్ఓలు కిరణ్ కుమార్, రామారావు, చంద్రముని,

కనక నరసారెడ్డి, నగరపాలక డిప్యూటి కమిషనర్ చంద్ర మౌళీశ్వర రెడ్డి,రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజేపి వరప్రసాద్,టిడిపి సుధా రెడ్డి, కాంగ్రెస్ చింతామోహన్,వై ఎస్ ఆర్ సి పి చంద్రా రెడ్డి,ఎ ఇ ఆర్ ఓ లు మరియు తహసిల్దార్లు వెంకటరమణ, జరీన బేగం, శిరీషా,ఎన్నికల తహసిల్దార్ సురేష్ ,డిటిలు కిరణ్మయి, విజయభాస్కర్, జీవన్ , తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్ పార్థివదేహానికి నివాళులు అర్పించిన తుడా ఛైర్మన్

- కుటుంబ సభ్యులకు పరామర్శ

తిరుపతి రూరల్, ఆగష్టు 17, మనం న్యూస్ : : తిరుపతి రూరల్ మండలం డిప్యూటీ తహ సిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న అశోక్ పిళ్ళై పార్థివ దేహానికి తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాళులు అర్పిం చారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందారు. ఓటేరు లోని నివాసం వద్ద కుటుంబ సభ్యులను మోహిత్ రెడ్డి పరామర్శించారు. కన్నీటి పర్యంతమవుతున్న భార్య, కుమారుడిని ఓదార్చారు. ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని, అధైర్య పడవద్దని, ధైర్యంగా ఉండాలంటూ చెప్పారు. గురువారం దహన సంస్కారాలు జరిగాయి. రెవెన్యూ డిపార్ట్మెంట్ లో విశిష్ట సేవలు అందించిన అధికారి ఇక మన మధ్య లేరని తలుచుకోవాలంటేనే ఎంతో బాధగా ఉందని మోహిత్ రెడ్డి అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.

నూతన వధూవరులకు చెవిరెడ్డి పెళ్లి కానుక అందజేత

తిరుపతి రూరల్, ఆగస్టు 17, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం సి.గొలపల్లికి చెందిన నూతన వధూవరులు విడుదల సుప్రియ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డిలకు చెవిరెడ్డి పెళ్లి కానుక అందజేశారు. వధూ వరుల కు పట్టు బట్టలు, బంగారు తాళి బొట్టు, కాలి మెట్టెలు, తిరుచానూరు అమ్మవారి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, శ్రీవారి లడ్డూ ప్రసాదం, అక్షింతలు తదితరాలతో కూడిన పెళ్లి కానుకను రూరల్ మండలం వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి గురువారం అందించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యుల్లా భావించి పెళ్లి కానుకను అందజేయడం ఆనవాయితీగా వస్తోందని వైస్ ఎంపీపీ అన్నారు. ఈ నెల 20వ తేదీన వివాహ మహోత్సవం జరుగనుందని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

గురుకుల పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

బంగారుపాళ్యం, ఆగస్టు 17, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థులకు గురువారం రాష్ట్ర పాలఏకిరి కార్పొరేషన్ చైర్మన్ ఎంబి కుమార్ రాజా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిల్లు, డిక్షనరీలు,ఫ్యాడ్ లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులు బాగా చదివి గురువులకు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాల న్నారు. ఈ కార్యక్రమంలో కేశవులు ప్రిన్సిపాల్ గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్లు జాబితా పరిశీలనలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

- బిఎల్‌వోలుకు దిశా నిర్దేశం.. తహశీల్దార్ శిరీష

చంద్రగిరి, ఆగస్టు 17, మనం న్యూస్ : ఓటరు జాబితా పరిశీ లనలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ శిరీష అన్నారు. గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఇంటిం టి ఓటరు జాబితా పరిశీలనలో భాగంగా బిఎల్ఓ లు తో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ బిఎల్ వో లుకు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోండి... ప్రతి ఒక్క బిఎల్ఓ ఖచ్చితమైన ఓటరు జాబితా తయారు చేయడానికి సహకరి ంచండి దిశ నిర్దేశం చేశారు. ఇంటింటికి బిఎల్ వో లు పరిశీలనకు వెళ్ళినప్పుడు కచ్చితంగా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. డబుల్ ఎంట్రీలు, మరణించిన ఓట్లు, కొత్త ఓటరు నమోదు జాగ్రత్తగా నిర్వహించాలని, ఇలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అదేవిధంగా ఎలాంటి అనుమానాలు ఉన్న ఓట్లు అధికారులకు తెలిపి అనుమానాలకు తావు లేకుండా ఓటరు జాబితా నివేదికను అందించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మోహన్ రెడ్డి, ఆర్ ఐలు సులో చనమ్మ , అమృత, ఎవిఎస్ఓ స్వర్ణలత, అసిస్టెంట్ ఉషారాణి, బి ఎల్ వోలు పాల్గొన్నారు.

మీ బిడ్డగా.. మోహిత్‌ను ఆదరించండి..!

- తండ్రి అడుగుజాడల్లో నడిచే తనయుడు
- గడప గడపలో.. ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో.. చెవిరెడ్డి లక్ష్మీ

తిరుపతి రూరల్, ఆగస్టు 17, మనం న్యూస్: చంద్రగిరి నియో జకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని.. మీ బిడ్డగా ఆదరించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీ మణి చెవిరెడ్డి లక్ష్మీ అభ్యర్థించారు. గురువారం తిరుపతి రూరల్ మండ లం పరిధిలోని సి.మల్లవరం పంచాయతీ కాలూరు గ్రామంలో గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించగా స్థానిక మహిళలు ఆమె వెంట గడప గడపకు పర్యటించారు. ప్రతి ఇంటా చెవిరెడ్డి లక్ష్మీకి హారతులు పట్టి ఆత్మీయ స్వాగతం లభించింది. ప్రతి గడపలో మహిళలు కుంకుమ బొట్టు పెట్టి గౌరవించారు. చెవిరెడ్డి లక్ష్మీ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆదరించారని, వచ్చే ఎన్నికల్లో ఆయన బిడ్డ మోహిత్ రెడ్డిని అలాగే ఆదరించాలని కోరారు. సేవ చేయాలన్న దృఢ సంకల్పం, జగనన్న సహకారంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతి పల్లెలో

అభివృద్ధి పనులకు నాంది పలికారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించండి.. తండ్రికి తగ్గ తనయుడుగా అందరికీ అందుబాటులో ఉండి మంచి చేస్తారన్నారు. ఈ కార్యక్రమం లో మొక్కల భారతి, వైఎస్ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొక్కల తిమ్మారెడ్డి, ఎంపీటీసీ సుభాషిణి, సీనియర్ నాయకులు కేశవ మూర్తి, కరిముల్లా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ, కరుణ, ఆప్యాయతలతో వైద్య సేవలు అందించాలి

- ఆరోగ్యశ్రీ సేవలను, ప్రసవాలను గణనీయంగా పెంచాలి
- ఖాళీగా ఉన్న అనస్తీసియా గైనకాలజీ పోస్టులను డెప్యూటేషన్తో భర్తీ
- జిల్లా కలెక్టర్ గిరీష
- వైద్య ఆరోగ్య రంగంపై అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- జిల్లా ఆస్పత్రిలో ఓపి సంఖ్యను పెంచాలి
- ఆసుపత్రికి వచ్చే పేదలకు నమ్మకమైన వైద్య సేవలు అందించాలి
- శాసనసభ్యులు నవాజ్ భాషా

మదనపల్లె క్రైమ్, ఆగస్టు 17, మనం న్యూస్ : జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రేమ, కరుణ, ఆప్యాయతలతో వైద్య సేవలు అందిం చాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ తెలిపారు. గురువారం మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో స్థానిక ఎమ్మెల్యే నవాజ్ భాషతో కలిసి జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న వైద్యులు, సిబ్బంది వివరాలు, రోజు వారి ఓపి సంఖ్య, అందిస్తున్న జనరల్ సేవలు, ఆరోగ్యశ్రీ సేవలు, మందుల స్టాక్, ఆసుపత్రి మౌలిక వసతులు, రోగులకు అందుతున్న వైద్యసేవలు, ఇతర సౌకర్యాలతో పాటు అత్యవసర మందులు, అవసరమైన వైద్య పరికరాల కొనుగోళ్లు తదితర అంశాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆయా విభాగాల వైద్యులు, సిబ్బందితో సుదీర్ఘంగా చర్చించారు. గత హెచ్డీఎస్ సమావేశంలో చర్చించిన అంశాల పురోగతిపై సమీక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యుడు దేవుడితో సమానమని ఆసుపత్రికి వచ్చే రోగులకు కరుణ ఆప్యాయతలతో అవస రమైన చికిత్సను అందించేందుకు వైద్యులు కృషి చేయాలన్నారు. వైద్యరంగంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి అనేక కార్యక్ర మాలను అమలు చేస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ సేవలను పెంచారు. వైద్య సేవలపై చీఫ్ సెక్రటరీ మరియు వైద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు జిల్లా ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ కింద ఇంకా మెరుగైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకోవాలి. ఒక నెల ముందు సాధారణ బదిలీలలో చాలామంది డాక్టర్లు ఇక్కడ నుంచి బదిలీ కావడం జరిగింది. దానివల్ల ముఖ్యంగా గైనకాలజీ, అనస్తీసియా, ఇంకా ఇతర సేవలలో కొంత ఇబ్బంది ఏర్పడింది. జిల్లాలో పనిచేస్తున్న అనస్తీ సియా గైనకాలజీ వైద్యులను మదనపల్లి ఆసుపత్రిలో డిప్యూటేషన్ పద్ధతిన విధులు నిర్వహించేలా ఒకటి రెండు రోజులలో ఆదేశాలు జారీ చేస్తామన్నారు. అలాగే ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఇతర వైద్యుల పోస్టు లను భర్తీకి కృషి చేస్తాం. ప్రసవాలకు ఇబ్బంది లేకుండా ఉండేందు కు యుద్ధ ప్రాతిపదికన గైనకాలజీ డాక్టర్ ను డిప్యుటేషన్ పై నియమి స్తామ న్నారు. గైనకాలజీ విభాగంలో అదనంగా 15 బెడ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యశ్రీ ఆపరేషన్లు ప్రైవేట్ ఆసుప త్రులకు వెళ్లకుండా జిల్లా ఆసుపత్రిలోనే గణనీయంగా జరిగేందుకు చర్య

లు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు వైద్యులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ సేవలు పొందుతున్న వారు జిల్లా ఆసుపత్రిలోనే సేవల పొందాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఆస్పత్రిలో 30, 40 శాతం మేర ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నారని... వాటిని 60, 70 శాతానికి పెంచేలా కృషి చేయాలని వైద్యాధికారులకు సూచించారు. భవి ష్యత్ అవసరాల దృష్ట్యా ఆసుపత్రిలో మౌలిక సదుపా యాలు మెరుగుప రచాలని, వైద్య పరికరాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీ ద్వారా అందించిన సేవలు, నిధుల వివరాలు కూడా అందజే యాల న్నారు. అలాగే గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రభు త్వాసుపత్రులపై నమ్మకం పెంచాలని కలెక్టర్ పేర్కొ న్నారు. సమావేశంలో ఎమ్మెల్యే నవాజ్ భాష మాట్లాడుతూ వైద్య ఆరోగ్య రంగా నికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రభుత్వ ఉద్దేశం, ఆశయాల సాధనకు వైద్యులు కృషి చేయాలి. ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువ గా నిరుపేదలు వస్తుంటారు. వైద్యసిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. వైద్యానికి వచ్చే రోగులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స అందించాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో నమ్మకం కలిగేలా వైద్యసేవలు అందాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల ద్వారా నాణ్యమైన సేవలందించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆసుపత్రిలో ఓపి సంఖ్యను పెంచాలని సూచించారు. రోగులకు అందించే చికిత్స విషయంలో అలసత్వం వహించవద్దు. రోగుల ఆరోగ్యం గురించి వైద్యులు పూర్తి పర్యవేక్షణ చేయాలి. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, పుట్టిన బిడ్డల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందే వైద్య సేవలపై ప్రజలకు మరింత నమ్మకం పెంచాలని ఏమ్యేల్యే తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందిస్తోంది. గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో తగిన వైద్య సదుపాయాలు లేక ప్రజలకు నమ్మకం సన్నగిల్లింది. వైద్యం కోసం ప్రజలు భూములు, ఇల్లు, వాకిలి అమ్ముకుని మరింత నిరుపేదలుగా మారేవారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజారోగ్యం మీద దృష్టి సారించి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలందించేందుకు పూనుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి నాణ్యమైన వైద్య సేవలు పొందుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో ఇదంతా సాధ్యమవుతోంది. ఆ విశ్వాసాన్ని నమ్మకాన్ని పెంచేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.చివరగా గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. ఆసుపత్రిలో అభివృద్ధి పనులకు తీర్మానం చేయగా, కమిటీ సభ్యులు అనుమతి తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో మురళి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల డిసిహెచ్ఎస్ లు డా.బీసీకే నాయక్, డా.డేవిడ్ సుకుమార్, మెడిక ల్ సూపరింటెండెంట్ డా.పద్మాంజలి, ఆర్ ఎం ఓ డాక్టర్ ప్రసాద్ రాజు, డిఎల్ డీఓ లక్ష్మీపతి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తాసిల్దార్ మహ బూబ్ చాంద్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్‌కు నివాళులర్పించిన చిత్తూరు డిఎంహెచ్ఓ ప్రభావతి దేవి

బంగారుపాళ్యం, ఆగస్టు 17, మనం న్యూస్: బంగారుపాళ్యం మండలానికి చెందిన శారద చిత్తూరు డిఎంహెచ్ఓ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ బుధవారం ఇంటి వద్ద మృతి చందగా శారద ను తమ స్వగృహం పెరుమాల్లపల్లి గ్రామంలో చిత్తూరు డి ఎం హెచ్ ఓ ప్రభావతి దేవి సందర్శించి శారదకు నివాళులు అర్పించి శారద తల్లిదం డ్రులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, సీనియర్ అసిస్టెంట్ సంఘం నాయ కులు మురళి,హెల్త్ అసిస్టెంట్ నాయకులు శరత్,చంద్ర, సతీష్,జార్జ్,శ్రీ వాణి, దాము, సిహెచ్ఓ షమీం తదితరులు పాల్గొన్నారు

ప్రజా గాయకుడు గద్దర్ సంస్కరణ సభ

పాకాల,ఆగస్ట్ 17,మనం న్యూస్:పాకాల భారతం మిట్ట లో ప్రముఖ విరసన కవి బాబ్జి గారి అధ్యక్షతన అన్ని ప్రజా సంఘాలు,ఉద్యోగ సంఘాలు గద్దరన్న సంస్కరణ సభను ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా సమాజంలో అణిచివేతకు వ్యతిరేకంగా తన గళాన్ని వినిపించిన గొప్ప విప్లవ కవి గద్దర్ అని అన్నారు.పీడిత ప్రజలలో చైతన్యం కోసం ఎన్నో పాటలు రాసి పాడారని అన్నారు. ఈ క్రమంలో తన శరీరంలో ఐదు బుల్లెట్లు దిగిన, వాటిని తన కాళ్ళ గజ్జెలుగా చేసుకొన్న గొప్ప వ్యక్తి గద్దరన్న అని పేర్కొన్నారు. ఈ వేళా దళితులకు, అనగారిన జీవితాలకు,అణిచి వేయబడుతున్న స్త్రీలకు గద్దరన్న లేనిది తీరని లోటు అని అన్నారు.నేడు మన మధ్యలో గద్దరన్న లేక పోయినా ఆయన పాడిన పాటలు మనల్ని ప్రభావితం చేస్తాయి అని అన్నారు. ఆయన ఏ ఏ ఆశయాల కోసం పోరాడినాడో ఆ ఆశయాలను నెరవేర్చడమే ప్రజా కళాకారులు, రచయితలు, కవులు, మేధా వులు చేయాలని కోరారు.కార్యక్రమంలో బి.టి.ఏ. ఉపాధ్యాయ సంఘాలు, యస్.సి,యస్.టి నాయకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పార్టీల నాయకులకు చట్టపరమైన అంశాలను దిశా నిర్దేశం చేసిన డీఎస్పీ

- పార్టీ మీటింగ్లకు పోలీసు అనుమతి తప్పనిసరి తీసుకోవాలి

పాకాల ,ఆగస్ట్ 17,మనం న్యూస్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో డీఎస్పీ యశ్వంత్ స్థానిక పాకాల పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన అనంతరం ఎలక్షన్స్ రాబో తున్న నేపథ్యంలో పాకాల మండలంలోని పార్టీ నాయకుల్ని కార్యకర్తలని పిలిపించి ప్రజలకు ఇబ్బందులు కలిగే లాగ ఎటు వంటి కార్యకలాపాలు చేయకూడదని పార్టీ మీటింగ్ లు ఏవైనా పెట్టుకోవాలనుకున్నప్పుడు పోలీస్ స్టేషన్ నందు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అనుమతి తీసుకోకుండా ఎటువంటి కార్యకలాపాలు మీటింగులు జరిపినట్లయితే చట్టపరమైన చర్య లు తీసుకుంటామని డిఎస్పి యశ్వంత్ తెలిపారు ఈ కార్యక్ర మంలో డీఎస్పీ యశ్వంత్ సిఐ ఓబులేసు పోలీసు సిబ్బంది పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భాకరాపేట వారపు సంతలో అన్న క్యాంటీన్

చిన్నగొట్టిగల్లు, ఆగస్టు 17, మనం న్యూస్: చిన్న గొట్టిగల్లు మండలం భాకరాపేట వారపు సంతలో గురువారం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నిర్వహించారు. చంద్ర గిరి ఇన్చార్జి పులివర్తి నాని,పులివర్తి సుధా రెడ్డి సంయుక్త సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని గత కొన్ని నెలలుగా నిర్వహిస్తున్నారు. భాకరాపేటలో ఉదయం 6 నుంచి సాయం త్రం 7గం. ల వరకు వారపు సంత జరుగుతుంది.వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తుంటారు. ఇక్క డికి వచ్చే పేద ప్రజలు ఆకలితో ఇబ్బంది పడరాదని గుర్తించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వందలాదిమంది ప్రజలకు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు.రుచికరమైన,నాణ్యమైన శుభ్రమైన ఆహారాన్ని ప్రజలకు అందించడం పట్ల ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. పేద ప్రజలకు ప్రతివారం అన్నదానం చేస్తున్న తెలుగు దేశం పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- పనులు ముమ్మరం అయ్యేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయండి
- ప్రభుత్వ పథకాలపై అధికారులు రెగ్యులర్‌గా మానిటరింగ్ చేయాలి
- బాధ్యతతో పని చేయకపోతే చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ గిరీష పి. ఎస్
- నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో సంక్షేమ అభివృద్ధి పనులు
- పేదవారి గృహ నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి : ఎమ్మెల్యే నవాజ్ భాష

మదనపల్లె క్రైమ్, ఆగస్టు 17, మనం న్యూస్: మదనపల్లి నియోజకవర్గం పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గ అభివృద్ధికి సమన్వయంతో బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి. ఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం మదనపల్లి ఆర్డీవో కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే నవాజ్ భాషతో కలిసి నియోజకవర్గ స్థాయి అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్, నాడు నేడు, రెవిన్యూ, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ అంశాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 22న జిల్లా ఇన్ చార్జి మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి మదనపల్లి నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తారన్నారు. ఈ నేపథ్యంలో నేడు ప్రాథమిక సమావేశం నిర్వహిస్తున్నాం. నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలి. మంత్రి సమీక్ష సమావేశం లోపు చిన్నచిన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలి. నియోజకవర్గానికి సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వాటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు అధికారులు అవసరమైన సమాచారంతో సమావేశానికి హాజరు కావాలి. స్థానిక ఎమ్మెల్యే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి పలు అంశాలలో సూచించిన సలహాలు సూచనలను దృష్టిలో పెట్టుకొని ప్రగతి సాధించేలా అధికారులు అందరూ కృషి చేయాలి. ప్రభుత్వం ఆశించిన స్థాయిలో అందరం కలిసికట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలి. గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్, పాల కేంద్రం, వైయస్సార్ డిజిటల్ లైబ్రరీ తదితర ప్రభుత్వ భవన నిర్మాణాలను వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవాలన్నారు ఆయా మండలాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి అభివృద్ధి సంక్షేమ పథకాలను పరుగులు పెట్టించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పేదలందరికీ పక్కా ఇంటి భాగ్యం కల్పించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మని ఆ దిశగా అధికారులు అందరూ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల్లో ఎక్కడా నాణ్యతా లోపం రాకూడదని అధికారులకు స్పష్టంగా సూచించా రు.సమావేశంలో ఎమ్మెల్యే నవాజ్ భాష మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గం పై ప్రత్యేక అభిమానంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో సంక్షేమ అభివృద్ధి పనులు మంజూరు చేశారు. ఆ పనులన్నీ నాణ్యతగా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. నియోజకవర్గంలో చేపట్టిన పనులలో ఇప్పటికే కొన్ని పూర్తికాగా, కొన్ని ప్రగతిలో, మరికొన్ని పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గృహ నిర్మాణాలు, నాడు నేడు, సచివాలయాలు, ఆర్బికేలు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఇతరాలలో నూరు శాతం లక్ష్యాలను సాధించాలన్నారు. పేదవారి గృహ నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పేర్కొన్నారు.అనంతరం ఆయా అంశాలలో కలెక్టర్ మరియు ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఇందులోహౌసింగ్ అంశంలో భాగంగా పోతపోలు గ్రామం మరియు ఇతర చోట్ల జగనన్న లేఅవుట్ పెండింగ్ బిల్లుల చెల్లింపుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే లేఅవుట్లలో ఇంకనూ మొదలు పెట్టని గృహాలను వెంటనే ప్రారంభించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. లేఔట్లలో లబ్ధిదారుల హౌస్ సైట్ లకు హద్దు రాళ్లను నాటే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి లేఅవుట్లో నీటి వసతి నిమిత్తం అవసరమైన అనుమతులు పొంది బోర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద లేఔట్లలో పనుల కల్పనతో పాటు ఉపాధి కూలీ బిల్లులు చెల్లింపుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. నాడు నేడు అంశంలో భాగంగా నియోజకవర్గ పరిధిలో మదనపల్లి, నిమ్మనపల్లి, రామసముద్రం లలో నాడు నేడు కింద 112 పాఠశాలల్లోని పెండింగ్ పనులను నాణ్యతగా పూర్తి చేయాలి. ఇందులో ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు లొంగరాదని సూచించారు. రెవిన్యూ అంశంలో భాగంగా అసైన్మెంట్ భూములకు సంబంధించి త్వరగా ప్రక్రియలను పూర్తి చేయాలి. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నియోజకవర్గంలోని ఎంపీడీవోలతో ఆర్డీవో సమీక్ష చేసి చేపట్టిన పనులలో ప్రగతి సాధించేందుకు లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి. ప్రాధాన్యత భవనాల అంశంలో భాగంగా పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన ప్రాధాన్యత భవనాలలో 14 భవనాలు పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించడం జరిగింది. ఇందులో 87 నిర్మాణాలు ప్రగతిలో ఉండగా, 28 ఇంకను ప్రారంభించాల్సి ఉందన్నారు. సదరు ప్రారంభించాల్సిన వాటిని వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఈ అంశంలో ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రగతిలో వెనుక పడటంపై గల కారణాలపై అధికారులతో ఎమ్మెల్యే ఆరా తీశారు. అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అధికారులు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు.గ్రామీణ నీటి సరఫరా అంశంలో భాగంగా జల్ వన్ మిషన్ ద్వారా చేపట్టిన పనులలో పెండింగ్ పనులను వెంటనే మొదలు పెట్టాలని అలాగే పెండింగ్ ఢిల్లీలో చెల్లింపుకు సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ లేఔట్లలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసి వంద శాతం ప్రగతి సాధించాలని ఈ డిసెంబర్ మాసంతంలోగా ఇంటింటికి కొళాయి కనెక్షన్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో మురళి, హౌసింగ్, ఎడ్యుకేషన్, రెవిన్యూ, పిఆర్, ఆర్డబ్ల్యూఎస్ జిల్లాస్థాయి అధికారులు, ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

సెలెక్ట్ ఈ వేస్ట్ రీసైక్లిన్

- ఈ వేస్ట్ రంగంలో తొలిసారిగా దేశంలో సెలెక్ట్ మొబైల్స్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

తిరుపతి, ఆగస్టు 17, మనం న్యూస్ : ఎల్క్ట్రానిక్స్ వేస్ట్ నిర్వహణ రీసైక్లిన్ లో తొలిసారిగా మిషన్ పేరుతో వినూత్న కార్యక్రమానికి మల్టీ బ్రాండ్ మొబైల్స్ మొబైల్స్ శ్రీకారం చుట్టింది. గురువారం స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్ లోని సెలెక్టెడ్ మొబైల్స్ సిఎండి వై గురు చేతుల మీదుగా మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆరోగ్యం పర్యావరణపై ఈ వేస్ట్ ప్రభావానికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటిస్తూ బాధ్యతాయుత పరిష్కారంతో సెలెక్టెడ్ మొబైల్స్ ఓ అడుగు ముందుకేసిందని అన్నారు. పరిశుభ్రత వాతావరణంలో జీవన ప్రమాణాలను పెంచే లక్ష్యంతో సేకరించిన ఈ వేస్ట్ ను నిబంధనలకు అనుగుణంగా రీసైక్లింగ్ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎల్క్ట్రానిక్ ఉపకరణాలు పర్యావరణానికి హాని కలిగించకుండా చూసుకోవడం చాలా ముఖ్యమన్నారు. బాధ్యతయుతంగా ఈ వేస్తూ నిర్మూలన దిశగా సెలెక్ట్ మొబైల్స్ ఈ వేస్ట్ రంగంలోని మూడు ప్రముఖ సంస్థలతో కలిసి పనిచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా సెలెక్ట్ మొబైల్స్ ప్రారంభించిన మిషన్ మొత్తం పరిశ్రమలకు ప్రేరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మోహన్ తంత్ర 2023 ఉత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలు

- ఎంబియు ప్రోగ్రాం చాన్సలర్ మంచు విష్ణు

చంద్రగిరి, ఆగస్టు 17, మనం న్యూస్ : మోహన్ తంత్ర 2023 ఉత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఎం బి యు విశ్వవిద్యా లయంలో గురువారం ఎంబియు ప్రోగ్రాం ఛాన్సలర్ మంచు విష్ణు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అద్భుతంగా సాంస్కృతిక, సాంకేతిక కార్యక్రమాలు జరిగిందని వెల్లడించారు. అదేవిధంగా విద్యార్థులు మంచి పెర్ఫార్మెన్స్ చేశారని తెలిపారు. ఎం బి యు వైస్ ఛాన్సలర్ ఆచార్య నాగరాజ రామారావు మాట్లాడుతూ అక్టోబర్19, 20,21 తేదీలలో మోహన్ తంత్ర 2023 కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో 30,000 వేలమంది వివిధ కళాశాల నుంచి విద్యార్థులు పాల్గొంటారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంచు విరానిక, మంచు అరియాన, మంచు వివియాన, ఎంబియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి రిజిస్ట్రార్ డాక్టర్ పార్థసారథి శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవం

తిరుపతి, ఆగస్టు 17, మనం న్యూస్ : ఏపీయూడబ్ల్యూజే తిరుపతి జిల్లా కార్యాలయంలో 67వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యూనియన్ వ్యవస్థాపకులు మానికొండ చలపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం ప్రసాద్, జిల్లా కార్యదర్శి పి నరేంద్ర, సహాయ కార్యదర్శులు కోటేశ్వర బాబు, తారక, పద్మనాభం, ఉపాధ్య క్షులు జోసెఫ్, కార్యవర్గ సభ్యులు రాధా కృష్ణ, శ్రీ రాజు, కిరణ్ కుమా ర్, చంద్ర శేకర్ రెడ్డి, రాజు, భారత్ రెడ్డి, శ్రీనివాసులు, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరిబా బు తదితరులు పాల్గొన్నారు. తిరుపతి తొలి మహాసభకు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్ట్ కృష్ణయ్య ను సన్మానించడం జరిగింది.

కరెంట్ చార్జీల బాదుడు

- ఈఎల్ఆర్ పేరుతో విద్యుత్ కోతలు

బుచ్చినాయుడు కండ్రిగ, ఆగస్టు 17, మనం న్యూస్: బుచ్చినాయుడు కండ్రి గా మం డలంలో గత 20రోజులుగా ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి10 గంటల వరకు ఈ ఎల్ ఆర్ పేరుతోబుచ్చినాయుడు కండ్రిగ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాను కట్ చేస్తున్నారు 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి వినియోగదారు నీ నడ్డి విరిచివిద్యుత్ సరఫరా సక్రమంగా చేయకపోవడం అధికార వైఎస్ ఆర్పార్టీ అసమర్ధ పాలనకు నిలువు టద్దం , ప్రతిరోజు రాత్రి వేళల్లో కరెంటు తీసివేయడం వల్ల వినియోగ దారులు చాలా సమస్యలకు గురవుతున్నారు అదేవిధంగా విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో పనిచేసే స్టాఫ్ కూడా సరి పడినంత మంది లేకపోవడం వలన వినియోగ దారులు ఇబ్బంది పడుతున్నారు ఈ విషయమై ఏఈ గారిని వివరణ కోరగా అవును మా సబ్ స్టేషన్‌లో సరిపడా స్టాఫ్ లేదు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యం సుధాకర్ నాయుడు , జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ టీ కన్నయ్య నాయుడు, శ్రీనివాసులు, ధనంజయ యాదవ్, రమణయ్య యాదవ్, బాబు, శ్రీనివాసులు, వీర రాఘవులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో ఫ్లెక్సీల రగడ

- వైకాపా పార్టీ ఫ్లెక్సీలకు నో పర్మిషన్
- టిడిపి పార్టీ ఫ్లెక్సీలకు పర్మిషన్

చంద్రగిరి, ఆగస్టు 17, మనం న్యూస్ : చంద్రగిరి పంచాయతీ అధికారుల నిర్వాకంతో ఫ్లెక్సీల గొడవ ప్రారంభమైంది. చంద్రగిరికి చెందిన టిడిపి నాయకుడు గౌస్ బాష జన్మదిన వేడుకలలో భాగంగా టిడిపి యువత మరియు అభిమానులు జన్మదినాన్ని పురస్కరించుకొని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి మహేశ్వరయ్య పంచాయతీ కార్మికుల నుండి టిడిపి ఫ్లెక్సీ తొలగించారు. విషయం తెలుసుకున్న గౌస్ బాషా పంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఈవోను అడగగా సమాధానం లేక మౌనం పాటించినట్లు వాపోయారు. ఈ సందర్భంగా గౌస్ బాషా మాట్లాడుతూ టిడిపి నాయకులు, అభిమానులు పైన కక్ష కట్టి, పోలీసులు అడ్డం పెట్టుకొని ఫ్లెక్సీలను చాలా బాధాకరమని, అదేవిధంగా అధికార పక్షం పార్టీ వాళ్లకు పెక్సీలకు నో పర్మిషన్... ప్రతిపక్షం పార్టీ వాళ్లకు పెక్సీలకు పర్మిషన్ తీసుకోవాలని పంచాయతి అధికారులు తీరు అని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారుకులైన వారు రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

టిటిడి చైర్మన్ కరుణాకర్ రెడ్డికి గజమాలతో ఘన సన్మానం

తిరుపతి, ఆగస్టు 17, మనం న్యూస్ : తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి టిటిడి బోర్డు చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్ రావు, డాక్టర్ వై .ప్రవీణ్ , పాల్ రాజ్ లు గజమాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. గురువారం స్థానిక పద్మావతి పురంలోని భూమన నివాసం వద్ద గౌరవ పూర్వకంగా కలిసి, దూష్యాలు వాలు కప్పి పుష్పగుచ్చంను అందించి గాజమాలతో సన్మానించారు.

అంతర్రాష్ట్ర మోటార్ సైకిళ్ల దొంగల అరెస్టు రిమాండ్‌కు తరలింపు

శాంతిపురం, ఆగస్టు 17, మనం న్యూస్: శాంతిపురం మండలం బడుగుమాకులపల్లి సంత జరుగు సమయంలో టిటిడి కళ్యాణ మండపం ముందు ఉంచిన బుల్లెట్ మోటార్ సైకిల్ దొంగతనానికి గురైంది, వాహన యజమాని ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పలమనేరు డిఎస్పి ఎన్ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు, రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ ఎస్సై డి మునిస్వామి, గుడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై లక్ష్మీకాంత్ మరియు సిబ్బంది చే ప్రత్యేక బృందం ఏర్పరచి ఈ కేసు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు కొనసాగుతుండగ 17.08.2023 వ మద్యాహ్నం తేదీ 1:30 గంటలకు రాళ్ళబూదుగూరు కే జి ఎఫ్ రోడ్ సమీపంలోని భారమతి సర్కిల్ వద్ద రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ ఎస్సై డి మునిస్వామి, గుడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై లక్ష్మీకాంత్ పోలీసు సిబ్బంది వాహన తనిఖీ చేయుచుండగా, ఇద్దరు వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనములో వస్తూ, పోలీసులును చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వారిని పట్టుకొని వారి వివరములు అడుగగా, వారు చేసిన దొంగతనములు మరియు బడుగుమాకులపల్లి సంత లో జరిగిన ద్విచక్ర వాహనం దొంగతనం గురించి చెప్పి, తాము పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేసినట్లు ఒప్పుకొన్నారు.మొదటి ముద్దాయిఫరూక్, వయసు 27 సం, బి సి కాలనీ, రాళ్ళబూదుగూరు గ్రామము, రెండవ ముద్దాయి ఎస్ ప్రకాష్, వయసు 26 సం రాళ్ళబూదుగూరు గ్రామము, శాంతిపురం మండలం చెందిన వారిగా గుర్తించారు.చాలా కాలంగా పై కనిన ఇద్దరు వ్యక్తులు రాళ్లబూదుగూరు, గుడుపల్లి మరియు మరియు కర్నాటక, తమిళనాడు కి చెందిన పలు ప్రాంతాలలో దొంగతనాలు చేసినారు. ముద్దాయిల నుండి బుల్లెట్ మోటార్ సైకిల్స్ -06,బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్స్ 05, హోండా డియో స్కూటీలు - 07,హీరో స్పెండర్ ప్లస్ మోటార్ సైకిల్స్ - 03,హోండా ఆక్టివా స్కూటీలు - 02,హోండా గ్రాజియా స్కూట్ - 01,టి వి యన్ అపాచీ మోటార్ సైకిల్ - 01,యమాహా =శ 100 మోటార్ సైకిల్ మొత్తం గా 26 మోటార్ సైకిళ్ళ విలువ సుమారు 40,00,000/- రూపాయలు ఉంటుందని తెలియజేశారు. ముద్దాయిలను అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించడమైనది. చిత్తూరు జిల్లా ఎస్పీ ఈ కేసు చేదించినందుకు, కుప్పం అర్బన్ కుప్పం అర్బన్ సీఐ శ్రీధర్, రాళ్ళబూదుగూరు ఎస్సై డి మునిస్వామి , గుడిపల్లి ఎస్సై లక్ష్మీకాంత్ మరియు పోలీసు సిబ్బంది ఏఎస్ఐ త్యాగరాజు, హరీష్, నటరాజ్, సతీష్, అరుణాచలం, నాగరాజు, బేటప్ప, జానకిరామ్ మరియు కళ్యాణ్ లను అభినందించి రివార్డులను అందజేశారు.

రాష్ట్ర మహాసభలకు ఎమ్మెల్యేని ఆహ్వానించిన ఏపీ ఎన్‌జిఓ నాయకులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 17, మనం న్యూస్ : ఈనెల 21 ,22వ తేదీన విజయవాడ లోని ఇందిరా మైదానంలో జరిగే ఏపీ ఎన్జీవో రాష్ట్ర మహాసభలకు హాజరు కావాల్సిందిగా స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డిని ఏపీఎన్జీవో నాయకులు గురువారం ఆహ్వానించారు. ముందుగా ఎమ్మెల్యేను శ్రీకాళహస్తీశ్వరుని కండువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా నాయకులు సి.చెంచు రత్నం యాదవ్ మాట్లాడుతూ విజయవాడలో జరిగే రాష్ట్ర మహాసభలకు తప్పక హాజరు కావాలని శాసన సభ్యులు మధుసూదన్ రెడ్డి గారిని కోరారు. ఈనెల 20వ తేదీ ఆదివారం సాయంత్రం శ్రీ కాళహస్తి మార్కెట్ యార్డ్ నుంచి సాయంత్రం 5:30 నిమిషాలకు ఎన్జీవో నాయకులు అందరూ అక్కడకు చేరుకొని విజయవాడకు బయలుదేరుతారన్నారు. అనంతరం ఎమ్మెల్యే హాజరై మహాసభలకు పచ్చ జెండా ఊపి బస్సులను సాగనంపాలని ఎన్జీవో నాయకులు కోరారు. మహాసభలకు ఉద్యోగ , ఉపాధ్యాయ , కార్మిక, కర్షకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో ఏపీ ఎన్జీవో శ్రీ కాళహస్తి తాలూకా యూనిట్ కార్యదర్శి నాగరాజు ,అసోసియేట్ సభ్యులు పివి. నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు జనార్ధన్ ,భాస్కర్, చిరంజీవి, హరిబాబు యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

ఇయల్ఆర్ పేరుతో విద్యుత్ కోతలు

- అంధకారంలో గ్రామీణ ప్రాంతాలు

బుచ్చినాయుడు కండ్రిగ, ఆగస్టు 17, మనం న్యూస్: మండలంలో గత 20 రోజులుగా ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు ఈఎల్ఆర్ పేరుతో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. బుచ్చినాయుడు కండ్రిగ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలు అంధకా రంలో ఉంటున్నాయి. ఎనిమిది దాఫాలుగా విద్యుత్ చార్జీలు పెంచి వినియోగదారుని నడ్డి విరిస్తున్నారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు.విద్యుత్ సరఫరా సక్రమంగా చేయక పోవడం అధికార వైఎస్ఆర్ పార్టీ అసమర్ధ పాలనకు నిలువుటద్దశీ అని మండల టీడీపీ అధ్యక్షులు సుధాకర్ నాయుడు అన్నారు. ప్రతిరోజు రాత్రి వేళల్లో కరెంటు తీసివేయడం వల్ల వినియోగదారులు చాలా సమస్యలకు గురవుతున్నారని అదేవిధంగా విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో పని చేసే స్టాఫ్ కూడా సరి పడినంత మంది లేకపోవడం వల్ల వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. మొద్దు నిద్ర పోతున్న వైయస్సార్ జగన్ ప్రభుత్వం ఇకనైనా మేల్కొని వినియోగదారులకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ టీ కన్నయ్య నాయుడు, శ్రీనివాసులు, ధనంజయ యాదవ్, రమణయ్య యాదవ్, బాబు, శ్రీనివాసులు, వీర రాఘవులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆపరేషన్ చిరుత - మరో చిరుత బంది

- భక్తుల భద్రత కోసం ఆపరేషన్ చిరుత కొనసాగిస్తాం
- భక్తుల చేతికి కర్రఇచ్చి బాధ్యత నుండి తప్పించుకోము
- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి

తిరుమల, ఆగస్టు 17, మనం న్యూస్ : తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల భద్రత దృష్ట్యా ఆపరేషన్ చిరుతను కోనసాగిస్తామని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. తిరుమల నడకదారిలో గురువారం తెల్లవారు జామున చిరుత బోనులో చిక్కిన విషయం తెలిసిందే. టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి తో కలసి కరుణాకర రెడ్డి గురువారం ఉదయం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అటవీ శాఖ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్మన్ మీడియా తో మాట్లాడారు. తిరుమల అటవీ ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కార్యచరణ రూపొందించి, అమలు చేస్తామన్నారు. వేకువ జామున 1:30 గంటల ప్రాంతంలో చిరుత బోనులో చిక్కిందని చెప్పారు.బోనులో చిక్కిన చిరుత మగ చిరుతగా అధికార్లు నిర్ధారించారని

ఆయన చెప్పారు. భక్తులకు భద్రత కల్పిస్తూనే, నడక మార్గంలోకి వచ్చే చిరుతలను బంధించే కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ చెప్పారు.అటవీ శాఖ అధికారుల ప్రతిపాదన మేరకే నడచి వచ్చే భక్తులకు చేతి కర్రలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. భక్తుల భద్రతలో భాగంగా అటవీ శాఖ సూచనల మేర కు అడవిలో 300 సిసి కె మెరాలు ఏర్పాటు చేశామని, మరో 200 కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. భక్తులకు కర్రు ఇచ్చి టీటీడీ తన భాధ్యత నుంచి తప్పించుకుంటోందని సోషియల్ మీడియాలో విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు.

తిరుమల భద్రతపై వివిధ విభాగాల నిపుణుల కమిటీలతో సమీక్ష

- సమీక్షించిన హోం శాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్

తిరుమల, ఆగస్టు 17,మనం న్యూస్ : తిరుమల భద్రతా పరమైన అంశాలపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రిన్సిపల్ సెక్రటరీ హోమ్ హరీష్ కుమార్ గుప్త ఐపిఎస్., గారిని తిరుమల భద్రతా కమిటీ ముఖ్య అధికారిగా నియమించడం జరిగింది. ఈనేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు హోంశాఖ కార్యదర్శి గారు గురువారం నాడు తిరుమల అన్నమయ్య భవన్ సమావేశం మందిరం నందు తిరుమల భద్రతపై వివిధ విభాగాల నిపుణుల కమిటీల సిఫార్సులను ఐ.ఎస్.డబ్ల్యు. ఐజి శశిధర్ రెడ్డి ఐపీఎస్., జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఐపీఎస్. కలసి ప్రస్పుటంగా సమీక్షించి సాధ్యాసాధ్యాలను గురించి చర్చించి ప్రభుత్వానికి నివేదికను సమర్పించడం జరుగుతుందని తేలిపారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ హోమ్ శ్రీ హరీష్ కుమార్ గుప్త ఐపీఎస్ గారు మాట్లాడుతూ నిత్యం 60 నుంచి 70 వేల మంది భక్తులు శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులతో కితకితలాడే ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రమే తిరుమల. ఇక్కడ భద్రతాపరమైన చర్యలు నిక్కచ్చిగా చేయాలంటే కత్తి మీద సాము వంటిది అయినను పోలీస్ శాఖ టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగాల వారు సమిష్టిగా కఠినతరమైన ఈ విధులను సునా యాసంగా నిర్వహిస్తూ తిరుమల పేరు ప్రఖ్యాతలను కాపాడుతున్నారు. అయిననూ మారుతున్న కాలానుగుణంగా ఏర్పడే సరికొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని, తగిన విధంగా అధికారులు, సిబ్బందికి శిక్షణ తరగతులను కూడా ఏర్పా టు చేయబోతున్నామని వివరించారు. మే నెలలో జరిగిన భద్రతా సమా వేశంలో పలు నిపుణుల కమిటీలను ఏర్పాటు చేసిన విషయం మనకు తెలిసిన విషయమే. ఈ రోజు ఆయా కమిటీల సిపార్సులను గురించి క్షేత్ర స్థాయిలో అమలు చేయుటకు గల సాధ్యాసాధ్యాలను పరిశిలించి ప్రభు త్వానికి సమగ్ర నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. తిరుమల పరిపా లనలో దర్శన టికెట్ల దగ్గర నుంచి అద్దె గదుల వరకు ప్రతి ఒక్క విభాగ ము భక్తుల యొక్క ఆధార్ కార్డు డేటా అనుసరణ సంధానించబడింది. కావున సైబర్ అటాక్స్ జరగకుండా భక్తుల యొక్క విలువైన సమాచా రాన్ని గోప్యంగా ఉంచుటకు నిష్ణాతులైన నిపుణులతో ప్రత్యేక సైబర్ సెల్ టి.టి.డి విజిలెన్సులో భాగంగా ఏర్పాటు చేసి, సైబర్ ఎటాక్ లు జరగకుండా పటిష్ట భద్రత కల్పిస్తామన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ వెబ్సైట్లు తిరుమల క్షేత్రం గురించి చేస్తున్న విష ప్రచారాన్ని అరికట్టి, నిరంతరం అటువంటి ఫేక్ వెబ్సైట్లను నిషేధించే చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. శ్రీవారి మాడవీధుల్లో 24/7 యాక్సెస్ కంట్రోల్ ఉండేలాగా ఏర్పాటు చేస్తూ అవసరమైన బీడీ టీం, సాయుధ దళాలను ఏర్పాటు చేసి, మూడు అంచల భద్రతా వ్యవస్థలో భాగమైన మూడో అంచె భద్రత వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. టి.టి.డి విజిలెన్సు అధ్వర్యంలో బాంబు డిస్పోసల్ టీం లను ఏర్పాటు చేసుకుని, నిరంతరం యాంటీ సబటేజ్ చెక్ నిర్వహించాలి. డాగ్ స్క్వాడ్ విభాగాన్ని మరింత బలంగా తయారుచేసి, తిరుమలకు భవిష్యత్తులో ఎలాంటి భద్రతా పరమైన సమస్య ఉత్పన్నం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలి. అందుకు అవసరమైన సిబ్బందికి ఇప్పటి నుంచే ప్రపంచ స్థాయిలో శిక్షణ ఇప్పించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఐ.ఎస్.డబ్ల్యు. ఐజి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల ప్రపంచంలోనే అత్యధిక భక్తుల రద్దీ ఉన్న మహా పుణ్యక్షేత్రం కావున మారుతున్న కాలానుగుణంగా ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు ఉన్న టెక్నాలజీ సహాయంతో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసే ప్రయత్నమే ఈ సమీక్ష సమావేశం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రస్తుతం తిరుమలలో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పోలీసులు, టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది బాగానే విధులు నిర్వహిస్తున్నారు. రోజు రోజుకి నూతన ఆవిష్కరణలతో సరికొత్త టెక్నాలజీ ద్వారా భద్రతా పరంగా సవాళ్లు ఎదురవుతున్న విషయం మనకు తెలిసిందే. అందుకు దీటుగా తిరుమల నందు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని అనుసంధానిస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ మరింత దృఢమైన భౌతిక భద్రత, సైబర్ సెక్యూరిటీలను ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ తిరుమలలో తాపీ పనుల కోసం ఉత్తర భారతదేశం నుంచి వచ్చి కొన్ని సంవత్సరాలుగా అనధికారికంగా తిరుమలలోనే బస చేస్తూ వారి తాపీ పనులను చేసుకుంటూ బ్రతుకుతున్నారు. కానీ వారికి అలవాటుగా ఉన్న గుట్కా పాన్ మసాలా వంటి తిరుమలలో నిషేధిత వస్తువులకు అలవాటై ఉన్నందు వలన వారు అక్రమంగా తిరుమలకు తరలించి వినియోగిస్తున్నారు. కావున వారిని సంబంధిత కాంట్రాక్టర్లు పనుల నిమిత్తం పగటి సమయంలో మాత్రమే తిరుమలలో ఉంచి సాయంత్రానికి తిరుపతిలో బస ఏర్పాట్లను చేస్తే ఈ నిషేధిత వస్తువుల అక్రమ రవాణాను సమూలంగా అరికట్టవచ్చునని సంబంధిత టీటీడీ అధికారులను కోరారు. తరచుగా తిరుమల బాలాజీ కాలనీ ప్రాంతం నందు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, టిటిడిలోని పలు విభాగాలను కూడా భాగస్వాములను చేస్తూ పూర్తిగా ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి తిరుమల నిషేధిత వస్తువులను కలిగివున్న గృహస్థులపై క్రిమినల్ కేసులను నమోదు చేసి, ఎక్కడికి అక్కడ కట్టడి చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా వివరించారు. తిరుమలలో శాంతి భద్రతలను కాపాడుటకు నిరంతరం క్రైమ్ పార్టీ ఐడి పార్టీలను బృందాలుగా ఏర్పాటు చేసి పిక్ పాకెట్, చిన్న పిల్లల కిడ్నాప్ వంటి నేరాలు జరగకుండా ముందస్తు సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకుని నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తెలుసుకొని కట్టడి చేస్తున్నామన్నారు. ఈ భద్రత సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీలు కులశేఖర్ లా అండ్ ఆర్డర్, రాజేంద్ర సెబ్, ముని రామయ్య తిరుమల, లక్ష్మీ నారాయణ రెడ్డి ఏఆర్, డిఎస్పీలు, సిఐలు, టిటిడి పలు విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అమ్మఒడి.. నాన్న ఒడి కాదు.. స్కూళ్లను నిర్మించండి

(మొదటిపేజీ తరువాయి)

పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సీఎం జగన్ పట్టించుకోడని.. ఎస్సీ, ఎస్టీ మంత్రులు పట్టించుకోవాలని హితవుపలికారు. 2019 ఎన్నికల ముందు జగన్ ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చారన్నారని.. అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు, ఉద్యోగులకు మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు సంగతి అడిగితే బెదిరిస్తున్నారని.. మంత్రులు బూతులు తిడుతున్నారన్నారు. జగన్ కొత్త ఉద్యోగాలు ఇవ్వలేదని... 5 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. 2024లో వైసీపీ ప్రభుత్వం రాదు అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చేశారు. జగన్ సర్కారుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలో స్పోర్ట్స్ స్కూల్‌ను మూయడం ఏమిటి? జగన్? పవన్ అని ప్రశ్నించారు. విశాఖలో దివిస్ పరిశ్రమ కాలుష్యం ఎక్కువ అయిందని, దివిస్ కాలుష్యం నుంచి ప్రజలను కాపాడాలని పవన్ చెప్పారు. పే అండ్ ప్లే ఏం పద్ధతి సరికాదని, స్టేడియంలో ఉచితంగా పిల్లలను ఆడుకునే విధంగా ఉండాలని పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. ప్రజల రద్దీని చూస్తే జన వాణీ కార్యక్రమాన్ని రెండు, మూడు రోజుల నిర్వహించాల్సి ఉంటుందని పవన్ అన్నారు.

జనసేన వస్తే దివ్యాంగులను గుండెల్లో పెట్టుకుంటాం: పవన్

జనసేన అధినేత పవన్ కల్యాణ్ విశాఖలో దివ్యాంగులతో కాసేపు ముచ్చటించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ మాట్లాడుతూ.. జనవాణి కార్యక్రమంలో దివ్యాంగుల సమస్యలపై చర్చిస్తాం. వారిని ఉన్నతమైన పరిపక్వతతో చూడాలి. దివ్యాంగుల చట్టం అమలు కావడం లేదు. వారిని ఇబ్బంది పెడితే శిక్షించే చట్టం రావాలి. రాష్ట్ర ప్రభుత్వం రూ.3వేలు ఇచ్చి సరిపెడుతుంది. జనసేన వస్తే వారిని గుండెల్లో పెట్టుకుంటాం. ఎన్డీయే భేటీకి వెళ్లినప్పుడు ప్రధాని మోదీతో మాట్లాడి న్యాయం చేస్తా. ఉపాధి కల్పించడంతోపాటు రుణాలు ఇచ్చి ఆదుకుంటామని పవన్ అన్నారు

నేడు విజయవాడలో

సీఎం వైఎస్ జగన్ పర్యటన

అమరావతి, ఆగస్టు 17 (మనం న్యూస్): నేడు సీఎం వైఎస్ జగన్ విజయవాడ పర్యటించనున్నారు. హయత్ ప్లేస్ హోటల్ను సీఎ జగన్ ప్రారంభించనున్నారు. ఉదయం 10.45 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి సీఎం బయలుదేరనున్నారు. పర్యాటక రంగంలో అత్యంత కీలకమైన స్టార్ హోటల్స్ స్థాపనలో ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన 'హయత్ ప్లేస్' విజయవాడ నగరంలో ఏర్పాటు చేసిన ఫోర్త్ స్టార్ హోటల్ ను సీఎం జగన్ ప్రారంభించనున్నారు. విజయవాడ ఏలూరు రోడ్డు గుణదల ఇఎస్ఐ ఆసుపత్రి సెంటర్ సమీపంలో నూతనంగా నిర్మించిన హయత్ ప్లేస్ ఫోర్త్ స్టార్ హోటల్ ను అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రధాన పట్టణాలలో హయత్ ప్లేస్ స్టార్ హోటల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో మూడు హయత్ ప్లేస్ గ్రూప్ హోటల్‌లను దిగ్విజయంగా నిర్వహిస్తూ పర్యాటకుల అభిమానాన్ని చూరుగొంటున్నామని హోటల్ హాయత్ ప్లేస్ చైర్మన్ రామిశెట్టి వీరాస్వామి తెలిపారు. విభజన అనంతరం ఏర్పడిన నూతన ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా విజయవాడ నగరంలో హయత్ ప్లేస్ హోటల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీఎం జగన్ ఈ నెల 18వ తేదీ ఉదయం 11 గంటలకు హయత్ ప్లేస్ ను ప్రారంభించేందుకు సుముఖత వ్యక్తం చేశారన్నారు. ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, హోటల్స్ రంగానికి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారని రామిశెట్టి వీరాస్వామి తెలిపారు.

మదనపల్లిలో ముగ్గురు ఆత్మహత్యాయత్నం

మదనపల్లె క్రైమ్, ఆగష్టు 17, మనం న్యూస్: వేరు వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్యయత్నంకు పాల్పడి మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని తట్టివారిపల్లెకు చెందిన ధనలక్ష్మీ (28) కుటుంబ కలహాలతో గురువారం ఉదయం ఇంట్లోనే గన్నేరుకాయలు తిని ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు ఆమెను ప్రభుత్వాసుప త్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు. కురబలకోట మండలం చింతమాకులపల్లె పంచాయతీ కొత్తవడ్డిపల్లెకు చెందిన మంజుల (40) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో ఆరోగ్యం కుదట పడకపోవడంతో గురువారం ఇంట్లోనే పురుగుమందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు ఆమెను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి అవుట్ పోస్టు సిబ్బంది సమాచారాన్ని ముదివేడు పోలీసులకు తెలియజేశారు.మదనపల్లె మండలం, పోతబోలు గ్రామానికి చెందిన గణేష్ (23) కుటుంబ సమస్యలతో గురువారం రాత్రి గన్నేరు కాయలు తిని ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు గుర్తించి అతన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

నూతన వధూవరులకు పెళ్లి కానుకలు పంపిణీ

- ఎంపీపీ మావిలి రెడ్డి హేమేంద్ర కుమార్ రెడ్డి

చంద్రగిరి, ఆగస్టు 17, మనం న్యూస్ : మండల పరిధిలోని నరశింగాపురం మరియు మిట్టపాలెం పంచాయితీలో గురువారం నూతన వధూవరులకు చెవిరెడ్డి పెళ్లి కానుకను ఎంపీపీ మావిలి రెడ్డి హేమేంద్ర కుమార్ రెడ్డి అందజేశారు. నరశింగాపురం చెందిన అమ్మగుంట సుధీర్ మరియు మిట్టపాలెం చెందిన అశ్విని సుజిత్ రెడ్డి నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమ, గాజులు, తాళిబొట్టు, కాలి మెట్లు, భాషికాలు, స్వీట్ బాక్స్, శ్రీవారి ప్రసాదం నూతన వధూవరుల తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తొండవాడ డివిజన్ అధ్యక్షులు నాగరాజ, పి ఆర్ ఓ గుణశేఖర్ రెడ్డి, కుప్పి రెడ్డి భాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చెంచురత్నం, వాలంటీర్ స్వర్ణలత, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

జాతీయ క్రీడాకారులకు అభినందనలు

- ఎంపి గురుమూర్తి, రాజేష్, భానుప్రకాష్ రెడ్డి

తిరుపతి రూరల్, ఆగస్టు 17, మనం న్యూస్: నెల్లూరు లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ సీనియర్ ఓపెన్ జూడో పోటీలలో పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు,జిల్లా జూడో సంఘం అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి, కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, జుడో కోచ్ గోపి లు తిరుపతి ఎంపీ డా.గురుమూర్తిని వారి స్వగృహము నందు కలిసి సాధించిన పతకాలను అందజేసారు. క్రీడాకారులు సాధించిన విజయానికి ఎంపి గురుమూర్తి అభినందనలు తెలిపారు.జిల్లాలో క్రీడల అభివృద్ధికి జెన్ అకాడమీ రాజేష్, భానుప్రకాష్ రెడ్డి లు చేస్తున్న కృషిని కొనియాడారు. క్రీడల కోసం తనవంతు సహాయం అందిస్తానానని అన్నారు.బంగారు పతకాలు – బి. కె. లావణ్య, ఆర్. ఝాన్సీ. వెండి పతకాలు – సుస్మిత, ఇందు, నంద, రవితేజ, లావణ్య, ఝాన్సీ. కాంస్య పతకాలు – లావణ్య, అనిత, జి. లవణ్య, ఇ. ప్రభావతి, బాలు లు సాధించారు.ఎంపీ గురుమూర్తి పెళ్ళిరోజు సందర్భంగా రాజేష్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్ కుమార్ క్రీడాకారులు శుభాకాంక్షలు తెలిపారు.

వరద తగ్గాకే పోలవరం కొత్త డయాఫ్రమ్ వాల్‌పై నిర్ణయం: సీడబ్ల్యూసీ

న్యూఢిల్లీ, ఆగస్టు 17 : పోలవరం వద్ద వరద ప్రభావం తగ్గిన తర్వాత కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం, డిజైన్లపై నిర్ణయం తీసుకుంటామని సీడబ్ల్యూసీ చైర్మన్ ఖష్వీందర్ వోరా తెలిపారు. క్షేత్రస్థాయిలో సమీక్షించాకే డయాఫ్రమ్ వ్రా నిర్ణయం తీసుకుంటామన్నారు. వరద తగ్గాక తమ ముందున్న ప్రత్యామ్నాయాలు పరిశీలిస్తామన్నారు. అప్పర్, లోయర్ కాఫర్ డ్యామ్లను పరిశీలించాల్సి ఉందన్నారు. డిజైన్ విషయంలోనే జల సంఘం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ''ఏపీ ప్రభుత్వం జవాబు ఆధారంగా డయాఫ్రమ్ వ్రా నిర్ణయం ఉంటుంది. సాంకేతిక వివరాలన్నీ పంపాకే సమీక్షించి సీడబ్ల్యూసీ నిర్ణయం తీసుకుంటుంది. తప్పనిసరైతే పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తాం. పోలవరంపై నిపుణుల కమిటీ వివరాలతో ఏపీ ప్రభుత్వం నుంచి లేఖ వచ్చింది'' అని సీడబ్ల్యూసీ చైర్మన్ తెలిపారు. పోలవరం ప్రాజెక్టులో పూర్తిగా కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పాక్షికంగా కట్టడం కంటే.. పూర్తిస్థాయి నూతన నిర్మాణమే మేలని అంచనా వేస్తోంది. సమయం, ఖర్చు ముఖ్యం కాదని, నిర్మాణ భద్రతే ప్రధానమని అభిప్రాయపడుతోంది.

గంగవరం పోర్టు వద్ద ఉద్రిక్తత

విశాఖపట్టణం, ఆగస్టు 17 (మనం న్యూస్): విశాఖ నగరంలోని అదానీ గంగవరం పోర్టు నిర్వాసితుల ఆందోళనతో యాజమాన్యం దిగి వచ్చింది. కార్మికుల డిమాండ్లకు రాతపూర్వక హామీ ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. మీడియాతో ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ అదానీ పోర్ట్ యాజమాన్యంతో మాట్లాడారు. ప్రతీ కార్మిక కుటుంబానికి వన్ టైం పేమెంట్ కింద రూ.10వేలు వెంటనే చెల్లించే విధంగా అంగీకరించింది. వార్షిక ఇంక్రిమెంట్ ఐదు శాతంతో పాటు అదనంగా ఏప్రిల్24 నుంచి ప్రతీ కార్మికునికి వెయ్యి రూపాయలు ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. డెత్ బెనిఫిట్స్ కింద ఈఎస్ఐ నిబంధనల మేరకు రూ.25 లక్షలు ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. తొలగించిన ఐదుగురు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు పోర్టు యాజమాన్యం అంగీకరించింది. అదానీ యాజమాన్యం రాక ముందు తొలగించిన ఇద్దరు కార్మికులను మాత్రం తీసుకునేందుకు అంగీకరించలేదు. అలాగే దీక్షలు చేస్తున్న సమయానికి జీతాలు ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించలేదు. యాజమాన్యంతో సంబంధం లేకుండా ప్రభుత్వ హామీలతో బ్యాంకు రుణాలకు ఆర్డీవో హామీ ఇచ్చా రు. యాజమాన్య హామీల ను కార్మికులకు ఆర్డీవో వివరించా రు. అదాని గంగవరం పోర్టులో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మి కులకు కనీస వేతనం రూ.36వేలు చెల్లించాలని, తొలగించిన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కార్మిక సంఘం నేతలు పోర్టు ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో పోర్టు వైపుకు ఎవరూ రాకుండా పోలీసులు భారీగా మోహరించారు. అదాని పోర్టు పరిసర ప్రాంతాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఇప్పటికే పోర్టు ప్రధాన ద్వారం వద్దకు కార్మికులు, కార్మిక సంఘం నేతలు భారీగా చేరుకున్నారు. వారిని పోలీ సులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కార్మికులకు పోలీ సులకి మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ దాడుల్లో పది మంది పోలీసులకు గాయాలయ్యాయి. పలు వురు కార్మి కులకు కూడా గాయాలయ్యాయి. పలువురు మహిళలు సొమ్మి సిల్లి పడిపోయారు. గాజువాక సీఐ కాలికి ముల్ల కంచె దిగగా.. ఇద్దరు కానిస్టేబుళ్లకు తలకి తీవ్ర గాయాలయ్యాయి. పోర్టు వద్ద బ్యారి కేడ్లు పెట్టి మరీ పోలీసులు అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు.

కేంద్ర నిధులను దారి మళ్లించిన ప్రభుత్వం

- అప్పులకుప్పగా ఎపి ఆర్థిక పరిస్థితి
- జగన్‌పై గవర్నర్‌కు బిజెపి నేతల ఫిర్యాదు

విజయవాడ, ఆగస్టు 17 (మనం న్యూస్): గ్రామాలను అభివృద్ధి చేస్తామని వైసీపీ హామీ ఇచ్చి, వాటిని అమలు చేయకుండా మోసం చేశారని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ఏపీ గవర్నర్‌కు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, సత్యకుమార్, బీజేపీ నేతలు ఫిర్యాదు చేశారు. పంచాయితీ నిధులు దారి మళ్లింపు, అపరిమితంగా చేస్తున్న అప్పులపై ఫిర్యాదు చేసినట్లు బీజేపీ నేతలు తెలిపారు. కేంద్రం పంచాయతీలకు ఇచ్చిన నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. గ్రామాల్లో ప్రభుత్వం పనులు నిలిపివేశారు. చిన్న చిన్న కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు చెల్లించలేని పరిస్థితి. ప్రభుత్వం బిల్లులు చెల్లించక పోవడంతో కొంతమంది కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ అంశంపై రాష్ట్ర గవర్నర్‌ను కలిసి పరిస్థితి వివరించాం. సర్పంచులకు న్యాయం చేయాలని, గ్రామీణ వ్యవస్థను కాపాడాలని కోరామని అన్నారు. రాష్ట్రంపై ఉన్న అప్పుల భారంపై పదేపదే బీజేపీ ప్రస్తావిస్తూ ఉంది. గడిచిన 4 సంవత్సరాల కాలంలో 7.44 లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చారు. ఎఫ్ఆర్బీఎంకు లోబడి తీసుకొచ్చిన అప్పు కొంతవరకు ఉంటే ఆ పరిధిలోకి రానివ్వకుండా అనేక విధాలుగా వేల కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం అప్పులు తెచ్చిందని దగ్గుబాటి పురందరేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టడం, వివిధ కార్పొరేషన్లు ద్వారా ఆదాయం లేని వాటిని కూడా ఉన్నట్లుగా చూపించి మరీ అప్పులు తెచ్చారు. బెవరేజ్ కార్పొరేషన్ ద్వారా కూడా మద్యం మీద అప్పులు తెచ్చారు. పేదలకు మద్యం సరఫరా చేసి కుటుంబాన్ని చిద్రం చేసి తద్వారా వచ్చే ఆదాయాన్ని చూపి అప్పులు చేయటం దుర్మార్గం. రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థగా గవర్నర్ ఉన్నారు కాబట్టి. వీటిపై స్పందించాలని ఈరోజు ఆయన్ని కలిసి విజ్ఞప్తి చేశాం. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆస్తులు తనఖా విషయాలపై కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించని అంశాలు ఎందుకు ప్రస్తావించలేదు. రాష్ట్ర ప్రభుత్వం మసి పూసి మారేడు కాయ చేసే విధంగా వ్యవహరిస్తుంది. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక స్థితిగతులపై కాగ్ నివేదిక కూడా ఇచ్చింది. ఆ రిపోర్టులో చూస్తే రాష్ట్ర ప్రభుత్వం తీరు ఎంత అధ్వానంగా ఉందో అందరికీ అర్థమవుతుందని పురందేశ్వరి మండిపడ్డారు.

మన బడి నాడు-నేడు నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి

● జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, ఆగస్టు, 17, మనం న్యూస్ : మన బడి నాడు-నేడు ఫేజ్-2 నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ మంజూరు చేసిన వాటికి తప్ప అనుమతి లేని నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.జి.సజన సంబంధిత అధికారులను హెచ్చరించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నాడు-నేడు ఫేజ్-2 పనుల పురోగతి, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో రూపు రేఖలు మార్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మన బడి నాడు-నేడు ఫేజ్-2 ద్వారా రూ.22కోట్ల 61 లక్షలు సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ లకు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్స్టెండిచర్‌కు సంబంధించి 87 శాతం ఉండగా, శిగుంద, కౌతళం, నందవరం మండ లాల్లో తక్కువ శాతం ఎక్స్టెండిచర్ నమోదయిందన్నారు. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల వారీగా సమగ్ర శిక్ష వారు 41 పాఠశాలకు 4కోట్ల 61 లక్షలు మాత్రమే ఖర్చు చేశారన్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం మొత్తం స్పెల్-1 క్రింద 1312 అదనపు తరగతి గదులు మంజూరు కాగా వాటిలో 14 పాఠశాలలలోని 104 అదనపు తరగతి గదులకు గాను ఇంకా 31 మొదలు కాలేదని ఆగస్టు 31వ తేది నాటికి పూర్తి చేయాల్సి ఉండగా ఇంకా ఎందుకు పూర్తి కాలేదని అధికారులను ప్రశ్నించారు..వీటిలో ఎక్కువ శాతం సమగ్ర శిక్ష వద్దే 16 ఉన్నాయని వాటిలో ఎర్రకోట గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు 12 మంజూరు కాగా వాటిలో ఇంకా 2 మొదలు పెట్టలేదన్నారు.. వారం, వారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పనుల పురోగతి పై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారని, పనులలో పురోగతి ఎందుకు లేదని జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సమీక్ష సమావేశం పూర్తి అయిన తరువాత అదనపు తరగతుల గదుల నిర్మాణాలకు సంబంధించి ఎర్రకోటలో 2, గుడేకల్లులో 4, కోటేకల్లులో 4 పెండింగ్‌లో ఉన్న వాటిని డిఈఓ, పంచాయతీ రాజ్ డిఈ, సమగ్ర శిక్ష ఈఈ ఈ రోజే సదరు పాఠశాలను పరిశీలించి పనులు మొదలు చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు పెండింగ్‌లో ఉన్న అన్ని అదనపు తరగతి గదుల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చెయ్యాలని సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కౌతాళం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అదన పు తర గతిగది నిర్మాణం చేపట్టకుండా, కేవలం మరమ్మతులు మాత్రమే చేశామని సంబంధిత అధికారులు తెలుపగా అదనపు తరగతి నిర్మాణం కోసం అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ తీసుకొని కేవలం మరమ్మత్తులు ఎలా చేస్తారని జిల్లా కలెక్టర్ కౌతాళం ఏఈపై కఠిన చర్యలు తీసుకోవాలని సమగ్ర శిక్ష ఈఈ కలెక్టర్ ఆదేశించారు. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ మంజూరు చేసిన వాటిని తప్ప ఇంకే ఇతర నిర్మాణాలు చేపట్టినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి

● ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప

గడివేముల, ఆగష్టు 17 (మనం న్యూస్) : స్థానిక ఎంఈఓ కార్యాలయంలో జిఈఆర్ సర్వేపై విద్యాసంక్షేమ సహాయకులతో జరిగిన వర్క్ షాపు నందు, ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప మాటాడుతూ, గడివేముల మండలంలోని బడి ఈడు పిల్లలందరూ, పాఠశాలలో ఉండే విధంగా చూడాలని, ఇది మీ బాధ్యతగా భావించి, పిల్లలందరినీ పాఠశాలలో నమోదు చేయాలని, విద్యా సంక్షేమ సహాయకులను సూచించారు. సర్వేలో ఎవరైనా పిల్లలను బడి బయట గుర్తిస్తే వారిని వెంటనే పాఠశాలలో నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఈఓ విమలా వసంతరా దేవి మాట్లాడుతూ, మండలంలోని 228 మంది వాలంటీర్లకు గాను 220 వాలంటీర్లు సర్వే పూర్తి చేశారని, మిగిలిన వాలంటీర్లు అందరితో సర్వే పూర్తి చేయించాలని సూచించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువును మధ్యలో మానేసి తిరిగి చదువు కొనసాగించాలని కోరుకునే వారు, ఓపెన్ స్కూల్‌ద్వారా పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుటకు అవకాశం ఉందని, అలా ఎవరైనా విద్యార్థులు గుర్తిస్తే వారిని వెంటనే ఓపెన్ స్కూల్ నందు నమోదు చేయించాలని, సంబంధిత అప్లికేషన్ ఫారాలను విద్యాసంక్షేమ నాయకులు అందించడం జరిగింది.

టిడిపి అభ్యర్థి హారతిని ఆశీర్వదించండి

ప్యాపిలి ఆగస్టు 17, మనం న్యూస్ : ప్యాపిలి పట్టణంలోని రెండవా వార్డులో టిడిపి నాయకులు ప్రచారం నిర్వహించి టిడిపి బలపరచిన అభ్యర్థి హారతిని ఆశీర్వాదించి గెలిపాంచాలని కోరారు. అభ్యర్థి హారతి మాట్లాడుతూ తమ వార్డులో ఎటువంటి సమస్య వచ్చిన అధికారుల దష్టికి తీసుకోపోయి సమస్య పరిస్కారనికి కషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బంకు నాగేంద్ర, గొల్ల రామమోహన్, చిన్న సుంకయ్య, వెంకటేశ్వర్ రెడ్డి,సుదర్శన్, చల్లా వీర, కొంగనపల్లి మధు, దానం మధు, మల్లి, పూజారి శివ కిషోర్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రాజు గోపురానికి విరాళం

కౌతాళం, ఆగష్టు 17 (మనం న్యూస్): : కౌతాళం మండల పరిధిలోని ఉరుకుందలో వెలిసిన శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కొరకు కర్నూలు వాస్తవ్యులు రామచంద్ర గౌడ్ కుటుంబ సభ్యులు రూ.101121/పాయలను విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి, బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకులు శివన్న స్వామి మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నందికొట్కూరు టౌన్, ఆగస్టు 17,(మనం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలోనూ బయట పాదయాత్రలోనూ మున్సిపల్ కార్మికులకు ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి హామీలను అమలు చేయడంలేదని సిఐటియు జిల్లా నాయకులు కే భాస్కర్ రెడ్డి, టీ గోపాలకష్ణ, వ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శి పి పకీరు సాహెబ్ వారు విమర్శించారు, గురువారం ,సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీర్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, డైలీ వేజ్ కార్మికులను రెగ్యులర్ కార్మికులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 21000 వేతనం ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా పాతబస్టాండ్ మీదుగ పటేల్ సెంటర్ చేరుకొని మానవహారం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పరమేష్ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు కే భాస్కర్ రెడ్డి, ఈ గోపాలకష్ణ, వ్యాకాస జిల్లా సహాయక కార్యదర్శి పిపకీర్ సాహెబ్ మాట్లాడుతూ, రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలోను బయట పాదయాత్రలోనూ మున్సిపల్ కార్మికులకు ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చారు అన్నారు, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేసి ,ఉద్యోగులకు మెరుగైన పిఆర్సిని ఇస్తామన్నారు, కాంట్రాక్ట్ హౌ టు సోర్సింగ్ సిబ్బందిని అందర్నీ పర్మినెంట్ ఆరు నెలలోపు పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారు, మున్సిపాలిటీలో దళారి వ్యవస్థను రద్దు చేస్తామన్నారు, మున్సిపల్ కార్మికులకు నెలకు లక్ష రూపాయల జీతం ఇచ్చిన తక్కువేనని అన్నారు, అమ్మ కూడా చేయని పనులను వారు చేస్తున్నారు మాట తప్పను మడమ తిప్పని వంశం మాది అని గట్టిగా చెప్పారన్నారు, అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడిచిన మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు ,ఇచ్చిన హామీలను అమలు చేయాలని అనేక రూపాల్లో ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు, ఇచ్చిన హామీలను అమలుచేయాలని ఈనెల 21న బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నాం , అయినా ప్రభుత్వం స్పందించకపోతే చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడతామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సి నాగన్న ,వి ఆంజనేయులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు భాస్కర్, నాగేశ్వరరావు, సర్వర్ ఖాన్, రామకష్ణ, చాంద్ బాషా, విజయ్, మారెన్న, చెన్నయ్య, రాము, సామన్న, తదితర కార్మికులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి

● పి రామచంద్రయ్య

పత్తికొండ ఆగస్టు 17మనం న్యూస్: రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతోసిపిఐ ఆధ్వర్యంలోచేపట్టే బస్సు యాత్ర నేడు విశాఖలో ప్రారంభమై సెప్టెంబర్ 8న తిరుపతి వరకుకొనసాగుతున్న బస్సు యాత్ర జయప్రదం చేయాలనిగురువారం స్థానిక చదువుల రామయ్య భవన నందు బస్సు యాత్ర కరపత్రాలు విడుదల చేస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య సిపిఐ సీనియర్ నాయకులు భీమ లింగప్ప సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబిరసూల్ సిపిఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ మద్దికేర మండల కార్యదర్శి నాగరాజు సిపిఐ నాయకులు హనుమన్న కారన్న నెట్టి కంటయ్య అన్వేషిలు కరపత్రాలు విడుదల చేసారు అనంతరం పి. రామచంద్రయ్య బి. గిడ్డయ్యలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులకి రాకముందు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు వాగ్దానాలు ఒకటి అమలు చేయకపోగా రైతులు కార్మికులు మహిళలు విద్యార్థులు యువజన హక్కులను హరించే రీతిలో చట్టాలు చేసారని మూడు వినాశక వ్యవసాయ చట్టాలు చేసి రైతాంగ ఆగ్రహం చవిచూసింది 44 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు కోడ్ లను తెచ్చి కార్మిక చట్టాలని నాశనం చేసారని అన్నారు ప్రతి సంవత్సరం రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసి యువతకు తీరని ద్రోహం చేసిందని ఇవన్నీ ప్రశ్నించే గొంతులను జైలుకు పంపుతూ వేధింపులకు గురి చేస్తున్నారని ఎపి రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి గత నాలుగు సంవత్సరాలుగా రివర్స్ పాలన సాగిస్తూ సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి పోలీస్ పహారా మధ్య ఇంటికే పరిమిత పై పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని పూర్తిగా అభివద్ధికి దూరంగా పెట్టారని అన్నారు జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచే స్తామని ఎన్నికల ముందు చేసిన వాగ్దానం నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు హంద్రీనీవా గుండ్రేవుల వేదవతి ఆర్డీఎస్ ప్రాజెక్టును పట్టించకపోగా వట్టి కాలువలుగా మిగిలిపోయాయని ప్రధానంగా పత్తికొండ ప్రాంతంలో చేసిన వాగ్దానం నియోజకవర్గంలోని చెరువులకు నీళ్లు ఇస్తామని హంద్రీనీ వా పందికొన రిజర్వాయర్ కింద ఉన్న కుడి ఎడమ కాలువ కాలువలు పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామని పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలకు హామీలుగానే మిగిలి ఉన్నాయని అన్నారు ఇప్పటికే వర్షాలులేక వేసిన విత్తనాలు మొలకతో ఎండిపోతున్నాయని హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా తుగ్గలి మద్దికేర మండలాల్లో మినీ రిజర్వాయర్ ఏర్పాటు చేసి నీళ్లు నింపగలిగితే పత్తికొండ ఎడారి నుండి కొంత భాగమైన పంట పొలాలకు సాగునీరు ఇచ్చి గ్రామాల త్రాగు నీరు ఇవ్వచ్చని దీనికి నిధులు కేటాయించి సాధించేదని ప్రభుత్వం మీద ఒత్తడి కోసం అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపి రాయలసీమ జిల్లాలను కాపాడాలని పెండింగ్లో ఉన్న ప్రాజెక్టు సత్వరమే పూర్తిచేయాలని వారు అన్నారు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి దొరికేంతవరకు నిరుద్యోగ భతి నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని రైతులు బ్యాంకులో తీసుకున్న పంట రుణాలన్నీపూర్తిగా రద్దుచేసి వ్యవసాయానికి పెట్టుబడి సాయం ఎకరాకు 10000 రూపాయలు ఇవ్వాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో బస్సుయాత్ర ఆగస్టు 17 తేదీ విశాఖలో ప్రారంభమై పత్తికొండకు సెప్టెంబర్ రెండో తేదీన వస్తుందని వారు అన్నారు పత్తికొండలో భారీ బహిరంగ సభకు వేలాది మంది పాల్గొని విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఆధ్వర్యంలో నాదేశం - నామట్టి కార్యక్రమం

కుప్పం, ఆగస్టు 17, మనం న్యూస్ : ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్-6 ఆధ్వర్యంలో గుడుపల్లె మండల పరిధిలోని గుండ్లసాగరం పంచాయితీ పరిధిలో నాదేశం బూ నామట్టి'' కార్యక్రమంలో భాగంగా రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు మొక్కలను నాటి నీరు పోశారు.ఈ సందర్భంగా ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... గుండ్లసాగరం పంచాయితీని వర్శిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్బూ6 తరపున దత్తత తీసుకుని కార్యక్రమాలు చేపడతామన్నారు. మొక్కలు నాటడం, మెడికల్ క్యాంపులు చేపట్టడం, స్వచ్ఛత పరిశుభ్రత వంటి అనేక కార్యక్రమాలు చేపట్టి పంచాయితీ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. పల్లెలు పచ్చగా ఉంటే దేశం సిరిసంపదలతో తూలతూగుతుందని, మొక్కలు నాటడం వాటిని పెంచడం ప్రతి ఒక్కరూ చేపట్టాలని కోరారు. మొక్కల పెంపకం మెట్లని, నాటిన మొక్కలను పసిపాపలాగా కాపాడాల్సిన బాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లపై ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని రూపుమాపాలన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. రాబోయే 25 సంవత్సరాలలో హరితదేశంలో చూడాలన్న ప్రతిజ్ఞను గుర్తు చేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ గ్రామాల్లో సైతం మొక్కలు నాటడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించాలని కోరారు. వర్శిటీ ఎన్ఎస్ఎస్ తరపున గ్రామాల్లో మొక్కలను నాటి పచ్చదనం పెంచుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వై.సి.రెడ్డి, డిఆర్ఓ మదన మోదన్, వర్శిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోకనాథం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఆర్.యశోద, యూనిట్-6 ఆఫీసర్ డా.యం.హరికష్ణ, యూనిట్ ఆఫీసర్లు డా.జి.శైలమ్మ, డా.శోభారాణి, డా.శ్రీనివాసులు, పిఆర్ఓ డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గుండ్లసాగరం పంచాయితీ సర్పంచ్ నాగరాజన్, పంచాయితీ కార్యదర్శి నలిని, పి ఆర్ ఓ దుర్గ ప్రవీణ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తెదేపాను గెలిపించండి

● ప్రచార కార్యక్రమంలో కే.ఈ శ్యాంబాబు

వెల్దుర్తి, ఆగస్టు 17, (మనంన్యూస్) : తెదేపా అభ్యర్థిని గెలిపించాలని పత్తికొండ ఇంఛార్జ్ కె.ఇ.శ్యాంబాబు అన్నారు. వెల్దుర్తి మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లె గ్రామంలో పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ భారీ మెజార్టీతో టిడిపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు టి.బలరాం గౌడ్ మండల మాజీ ఎంపిపి సభ్యులు సుబ్బారాయుడు,మాజీ మండల అధ్యక్షులు జయరాముడు, కర్నూలు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరభద్ర,మాజీ జెడ్పిటిసి సభ్యులు ఐజయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు బజార్ యువత అధ్యక్షులు సుధాకర్ గౌడ్,కలుగోట్ల రామకష్ణ, గోవర్ధనగిరి రామచంద్రుడు, నర్సాపురం ధనుంజయ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, రాంబాబు, అభితేజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

2 రోజుల పాటు పోస్టల్ ఉద్యోగుల సమావేశాలు

నంద్యాల, ఆగస్టు17,మనంన్యూస్ : ఈ నెల 26 నుండి 27 వర కు ఎస్సి, ఎస్టీ పోస్టల్ శాఖ ఉద్యోగులకు రెండురోజుల పాటు సమావేశాలే జరుగనున్నాయి. ఈ విషయాన్ని నంద్యాల పోస్టల్ శాఖ ఎస్సిఎస్టీ యూనియన్ నాయకులు, మాజీ సబ్ పోస్ట్ మాస్టర్ బుట్టి పెద్దన్న గురువారం తెలిపారు.చెన్నై నగరంలో దేశవ్యాప్తంగా 26,27 తేదీలలో జరిగే ఈ సమావేశానికి పోస్టల్ శాఖలోని ఎస్సి, ఎస్టి ఉద్యోగుల సంగం నాయకులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

మహానందిలో రైల్వే డిఆర్ఎం పూజలు

మహానంది, ఆగస్టు17,మనంన్యూస్. : మహానందీశ్వరుని సన్నిధిలో రైల్వే డిఆర్ఎం మనీష్ అగర్వాల్ పూజలు నిర్వహించారు. గురువారం స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయ ముఖమండపంలో ఈ ఓ చంద్ర శేఖర రెడ్డి, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో వేదపండితుల ఆశీర్వచనం మధ్య దుషాలువాతో సన్మానించి స్వామివార్ల ప్రసాదాలను అందజేశారు.

బంధువుల వేధింపులు రక్షణ కల్పించండి

● పోలీసులను వేడుకొంటున్న బాధితుడు

చిన్నగొట్టిగల్లు, ఆగస్టు 17, మనం న్యూస్: బంధువులు వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి తమకు దాపరించిందని వారి నుండి మమ్మల్ని రక్షించాలని మిట్టపల్లి ప్రకాష్ రెడ్డి పోలీసులను వేడుకుంటున్నట్లు తెలిపారు. గురువారం భాకరాపేట స్థానిక విలేకరుల సమావేశంలో ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా కర్ణాటక,చిక్కబళ్ళ పురములో గత 7 సంవత్సరాలు గా పని చేస్తున్నానని తెలిపారు.ఐతే చిట్టిచెర్ల గ్రామం భోరెడ్డిగారి పల్లిలో ఉంటున్న మా అమ్మ మిట్టపల్లి ప్రమిలమ్మ ను అదే ఊరిలో ఉన్నటున్నటువంటి మిట్టపల్లి సహదేవ రెడ్డి, మిట్టపల్లి రజిత, మిట్టపల్లి రవీందర్ రెడ్డి, మిట్టపల్లి లక్ష్మి దేవి, మిట్టపల్లి వెంకట్రామరెడ్డి రెడ్డి, కుండల కృష్ణా రెడ్డి , మిట్టపల్లి వెంకట్రామరెడ్డి, మిట్టపల్లి సురేందర్ రెడ్డి అనే వ్యక్తులు. మానసికంగా హింసిస్తూ, కనబడిన ప్రతిసారీ బూతు మాటలతో తిట్టడం చేస్తున్నారన్నారు.వారికున్న రాజకీయ పలుకుబడి తో మాపైన మూకుమ్మడి గా దాడులకు పాల్పడుతూ నరక యాతనకు గురిచేస్తున్నారన్నారు. సామాజికంగా, విజ్ఞాన పరంగా నియంత్రణ చేయలేక, తమపై చేస్తున్న స్వార్థ పూరితమైన, అనైతిక పరమైన దాడులనుంచి తమ్ము ను రక్షించాలని ఆయన వేడుకున్నారు.

విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 17, మనం న్యూస్: మండలంలోని తొండమనాడు, అక్కుర్తి, ముచ్చువోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 45 మంది విద్యార్థులకు స్కూల్ మేళా స్వచ్ఛంద సంస్థ వారిచే విద్యాసామగ్రి బట్టలు పంపిణీ చేశారు. తొండమనాడు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించడం స్వచ్ఛంద సంస్థలు తమ వంతు కృషి చేయడం గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమం లో స్కూల్ మేళ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ప్రజా ప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ప్రదీప్ కుమార్, గాంధీ, ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, చిరంజీవులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు అవగాహన కోసం 5కే రన్

- ఓటరు నమోదు అవగాహన కోసం 5కే రన్
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 17, (మనం న్యూస్) : ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు స్వీప్ యాక్టివిటీ కింద ఈ నెల 19న జిల్లాలో నిర్వహించే 5కే రన్‌ను విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రజల్లో ఓటరు నమోదు, ఓటు ప్రాధాన్యతను విస్తృతంగా ప్రచారం చేసేందుకు స్వీప్ యాక్టివిటీ పేరుతో ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 19న జిల్లాలో 5 కిలో మీటర్ల పరుగు పందెంను నిర్వహించడానికి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించి 5కే రన్ విజయవంతం చేయడానికి మార్గనిర్దేశం చేశారు. 19న ఉదయం 7 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి జెండా ఊపి రన్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. 5కే రన్‌లో పా+ల్గొనే ఔత్సాహికులు ఉదయం 6 గంటలకు పాల్‌టెక్నిక్ కళాశాల ప్రాంగణానికి చేరుకోవాలని తెలిపారు. ఈ రన్‌లో 8 నుండి 10వ. తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనేలా చూడాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఔత్సాహికులైన యువతీ, యువకులు ఎవరైనా 5కే రన్‌లో పాల్గొనవచ్చని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పిఇటిలు, కోచ్‌లు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కలెక్టర్ చెప్పారు. రన్‌లో పాల్గొనే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాల నుండి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఐ.డి.ఓ.సి వరకు ఈ రన్ ఉంటుందని తెలిపారు. రన్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ టీషర్టులు, విజేతలకు ప్రశంసా పత్రాలను, బహుమతులను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. తాగునీరు, అత్యవసరమైన వైద్య సేవలకు 108, గ్లూకోజ్ వాటర్ తదితర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 5కే రన్ ను మొత్తం 6 కేటగిరీల వారీగా విభజించాలని సూచించారు. పాఠశాల సాయి, కళాశాల స్థాయి, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉండాలన్నారు. కలెక్టరేట్, వివిధ జిల్లా కార్యాలయాల సిబ్బంది అందరూ విధిగా పాల్గొనాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు, స్వీప్ నోడల్ ఆఫీసర్ రామ మహేశ్వర్ రెడ్డి, డిఇఓ గోవింద రాజులు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ నరసింహ, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో కలిసి 5కే రన్ పోస్టర్లను ఆవిష్కరించారు.

అన్నదానం మహాదానం

ఎల్బీనగర్, ఆగస్టు 17, (మనం న్యూస్): అన్నదానం మహాదానం అని లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కనెక్ట్ సుప్రీం అధ్యక్షుడు, శ్రీ అన్నపూర్ణ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ మంచుకొండ సురేందర్ గుప్తా అన్నారు. గురువారం చైతన్యపురి లోని భవాని మాత ఆలయం వద్ద దాదాపు 600 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ గుప్తా మాట్లాడుతూ లైన్స్ క్లబ్ నుండి ఎంతోమంది పేదలకు అన్నదానం పాటు వివిధ రూపాలలో సహాయ సహకారాలు అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి సుధాకర్, నల్లపాటి బసంత్ తదితరులు పాల్గొన్నారు.

317 జివో బాధిత ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు బదిలీ చేయిస్తాం

- పిఆర్టీయు

జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్ 17, (మనం న్యూస్): 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు తీసుకువచ్చే బాధ్యత తమదేనని పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాల్ల అమర్ నాథ్ రెడ్డి, బోయినిపల్లి ఆనంద్ రావు స్పష్టం చేశారు. పిఆర్టీయు టిఎస్ సభ్యత్వ నమోదులో భాగంగా గురువారం వెల్గటూర్ మండలంలోని కప్పారావుపేట, వెల్గటూర్, గుల్లకోట, కొండాపూర్, ఎండపెల్లి, జగదేవ్ పేట గ్రామాల్లోని పాఠశాలల్లో సభ్యత్వాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను 2024 మార్చి తర్వాత రిటైర్డయిన ఉపాధ్యాయుల ఖాళీల్లో, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల ఖాళీల్లో భర్తీ చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు వెల్గటూర్ మండల అధ్యక్షులు చింతపండు నర్సింగమ్, ప్రధాన కార్యదర్శి నిమ్మ రవి, మండల కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఎవిఎన్.రాజు, దహగం గణేష్, చీటి భూపతి రావు, శ్రీనివాస్ రెడ్డి, రాజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తుదారులకు అన్యాయం

చేర్యాల, ఆగస్టు 17, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఇల్లులేని నిరుపేదలకు స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తూ కేవలం అతి తక్కువ గడువు ఇవ్వడం ద్వారా ఎంతో మంది అర్హులైన గృహలక్ష్మి దరఖాసుదారులు అన్యాయానికి గురయ్యారని చేర్యాల మండల అధ్యక్షులు కాశెట్టి పాండు పటేల్, పట్టణ అధ్యోఉలు కాటం సురేందర్‌లు అన్నారు. గురువారం రోజున గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల పక్షాన ఎంఆర్ఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాటాల్డుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి దరఖాస్తుదారులకు కేవలం 3, 4 రోజుల సమయమిచ్చి దరఖాస్తు చేసుకోవాలని చెప్పడంతో ఎంతోమంది పేద ప్రజలు దరఖాస్తు చేసుకోలేకపోయారన్నారు. వారికి సంబంధిత ధృవపత్రాల కోసం బిఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులను తప్పుదోవ పట్టిస్తున్నారని, బిఆర్ఎస్ నాయకులు పత్రాలు తీసుకొని ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. నాయకులు ఇప్పటికైనా ఆలోచించి లబ్ధిదారులందరూ దరఖాస్తు చేసుకునేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్, జిల్లా అధికార ప్రతినిధి నర్ర మహేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు అంకుగారి ధశిధర్‌రెడ్డి, పోతుగంటి రామదాసు, మండల ప్రధాన కార్యదర్శి పచ్చిమడ్ల రమేష్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు వెంటనే డబుల్ ఇండ్లు అందించాలి

- దౌల్తాబాద్ బీజేపి మండల అధ్యక్షులు కిషన్ డిమాండ్

దౌల్తాబాద్, ఆగస్టు 17, మనం న్యూస్: బీజేపి మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులకు వెంటనే అందించాలని బీజేపి మండల అధ్యక్షులు కిషన్ డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండలంలో పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి అర్హులైన వారికి అందించాలని డిమాండ్ చేస్తూ హసీల్దార్ సుజాతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అందించి, అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గడ్డమీది స్వామి, బొల్లం స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు కుమ్మరి నర్సింలు, సీనియర్ నాయకులు భూపాల్‌రెడ్డి, రామస్వామి గౌడ్, ముబారస్‌పూర్ ఉప సర్పంచ్ కుమ్మరి స్వామి, నాయకులు లక్ష్మణ్, అనిల్‌రెడ్డి, శ్రీశైలం, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి ధర్నా

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 17, (మనం న్యూస్) : అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కృష్ణ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేస్తుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆవాస్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో అక్కడక్కడ కొన్నింటిని నిర్మించిందని తెలిపారు. అలాగే వనపర్తి పట్టణంలో సైతం కేంద్ర ప్రభుత్వం నిధులతో చిట్యాల రోడ్డు నుందు అప్పాయిపల్లి, రాజాపేట, పెద్దగూడెం, పీర్లగుట్లపై నిర్మాణం చేపట్టిందన్నారు. అప్పాయిపల్లిలో నిర్మించి పేదలకు పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో సౌకర్యాలు లేవని, వాటిని వాగులో కట్టడంతో వర్షం నీరు ప్రతి ఇంట్లోకి చేరుతుందని, విష పురుగులు ఇళ్లల్లోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంచినీటి పైపులైన్లు, డ్రెయినేజీ పైపులైన్లు పక్కపక్కనే ఉండడంతో వాటర్ కలుషితమై ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. పాలకులు అప్పాయిపల్లి డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో సిఎం కేసిఆర్ అర్హులైన వారికి డబుల్ బెడ్ రూంలు మంజూరు చేస్తామని చెప్పి వదిలేశారని, సొంత స్థలం ఉంటే రూ. 5లక్షలు ఇస్తామని చెప్పి.. నేడు పేరు మార్చి గృహలక్ష్మి పథకం కింద రూ. 3 లక్షలు ఇస్తామన్న వాటికైనా అర్హులైకు అందుతాయా అని ప్రశ్నించారు. కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించిన సిఎం గ్రామానికి ఇద్దరు, ముగ్గురుకు అందజేసి ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ మురళీధర్‌కు వినతి పత్రం అందజేశారు. ధర్నాలో జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, మండల అధ్యక్షులు, సర్పంచు దేవేందర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, కో-కన్వీనర్ ప్రవీణ్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు అనుజ్ఞ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి సూగురు రాము రాయన్న సాగర్, జిల్లా కార్యవర్గ సభ్యులు జేబి వెంకటేశ్, శంకర్, వెంకటేష్‌నాయుడు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేష్, జిల్లా కార్యదర్శి పరశురాం, బిజెవైఎం పట్టణ అధ్యక్షులు తిరుమలేష్, దళిత మోర్చా నాయకులు కొమ్ము సామెల్, సుబ్రహ్మణ్యం, కృష్ణ గౌడ్, రాఘవేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇళ్ల నిర్మాణానికి రూ. 5లక్షలు

- మాజీ మంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 17, (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోడానికి రూ. 5లక్షలు ఇస్తామని మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు. వనపర్తి మున్సిపాల్టీ పరిధిలోని 10వ, 11వ వార్డు కమిటీలకు ముఖ్య అతిథిగా డాక్టర్ చిన్నారెడ్డి హాజరు అయ్యారు. వార్డు కౌన్సిలర్లు జయసుధ మధు, సుమిత్ర యాదగిరి ఆధ్వర్యంలో కమిటీలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్లు లేని పేదలను ఇల్లు కట్టుకునేందుకు రూ. 5లక్షలు, గ్యాస్ సిలిండర్ రూ. 500లకే అందజేస్తామన్నారు. రైతులకు రూ. 2లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిఆర్ఎస్ మాయమాటలు నమ్మకండని సూచించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చందర్, మాజీ పట్టణ అధ్యక్షులు డి. కిరణ్ కుమార్, ఓబిసి జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మద్ మియా, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ డి. వెంకటేష్, సేవాలల్ జిల్లా అధ్యక్షులు జానకి రాముడు, గంధం చిట్టెమ్మ, లీలావతి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాగి అక్షయ్, కార్యదర్శి నరసింహ, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, మెంటపల్లి రాములు, వెంకటేశ్వర్ రెడ్డి, రేవల్లి మండల అధ్యక్షులు పర్వతాలు, గోపాలపేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, అబ్దుల్లా, ద్యారపోగు విజయ్, దిలీప్, వెంకటేష్, ఆసీఫ్, సేవాదళ్ వెంకటేష్, ద్యారపోగు శివ, ద్యారపోగు శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి గడపగడపకు కాంగ్రెస్

- యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 17 (మనం న్యూస్) : యూత్ ఫార్మేషన్ డేను పురస్కరించుకొని నియోజకవర్గంలో నేటి నుండి గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివసేనా రెడ్డి మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున రానున్న ఎన్నికల్లో తాను పోటీలో ఉంటానని చెప్పారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏమేం చేస్తామన్న విషయాలపై ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. కర్నాటకలో మహిళలకు రూ. 500లకే సిలిండర్ పంపిణీ, మహిళలకు ఉచిత బస్ రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఏదేమైనా పార్టీ అధిష్టానం నిర్ణయానికి అందరం కట్టుబడి ఉంటామని, రాహుల్ గాంధీ అజెండానే అందరి అజెండాగా పని చేస్తామని చెప్పారు. సమావేశంలో డిసిసి మాజీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యువజన సంఘం నాయకులు చంద్రమౌళి, వాల్యా నాయక్ తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు ఎల్ఓసి అందజేత

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 17, (మనం న్యూస్) : సిఎం సహాయ నిధి లబ్ధిదారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సిం గిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం ఎల్ఓసిని అందజేశారు. ఇం దులో భాగంగా. వనపర్తి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన చిన్న రాములుకు చికిత్స నిమిత్తం సిఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ. 1లక్ష ఎల్ఓసిని హైదరాబాద్ లోని మంత్రుల నివాస సముదాయంలో మంత్రి అందజేశారు. సి ఎం సహాయ నిధి నిరుపేదలకు ఒక వరంలా మారిందని మం త్రి తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి

- 26లోగా పేర్లు నమోదు చేసుకోవాలి : డిఇఓ

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 17, (మనం న్యూస్) : జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఈ నెల 26లోగా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5వ. తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు 15 సంవత్సరాల సర్వీసు, ఉపాధ్యాయులకు 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి ఉండాలన్నారు. సంబంధిత మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు ప్రతి మండలం నుండి ముగ్గురు ఉపాధ్యాయులను ఎంపిక చేసి పైన తెలిపిన తేదీలోగా దరఖాస్తులను డిఇఓ కార్యాలయంలో సమర్పించాలని ఆయన సూచించారు.

ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

ఎల్బీనగర్ ఆగస్టు 17, (మనం న్యూస్): ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధమని ఆర్కే పురం డివిజన్ బిఆర్ఎస్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యాం గుప్తా అన్నారు. ఎన్టీఆర్ నగర్ లోని దర్గా వద్ద శ్యామ్ గుప్తా ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ పేరుని ఓటర్ లిస్టో ఉందో లేదో సరి చూసుకోవాలి అని అన్నారు. 18 ఏళ్ల నిండిన యువతి, యువకులు ఓటు నమోదుకు అర్హులని తెలిపారు. అడ్రస్, చిరునామా, పేరులో తప్పులను సరిచేసుకునేందుకు అవకాశం లభించింది అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రఫీక్ బాబా, శంకర్ మహరాజ్, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

లయన్ కాచం శ్రీనివాస్ జన్మదినము సందర్భంగా నిరుపేద వైశ్య కుటుంబానికి కుట్టు మిషన్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాచం ఫౌండేషన్ అధినేత డాక్టర్ కాచం సత్యనారాయణ, కాచం సాయి , కండే రామ్ నరేష్ ,నంగునూరు రమేష్ , ఇరుగు శ్రీధర్, ఇతర ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

- ఎల్బీనగర్ ఆగస్టు 18(మనం న్యూస్)

ఆనాటి నుంచి భారత్-పాక్ మధ్య కయ్యమే!

హైదరాబాద్: ఆసియా దేశాల్లో క్రికెట్ ఆడే దేశాల ఐక్యత కోసం ఏర్పడిన ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ).. క్రికెట్ విస్తరణే లక్ష్యంగా ఆసియాకప్పు ప్రారంభించింది.
ఏసీసీలో సభ్యత్వం ఉన్న దేశాల మధ్య ప్రతీ రెండేళ్లకు ఒకసారి ఈ టోర్నీ నిర్వహించాలని నిర్ణయించింది.1984లో యూఏఈ వేదికగా తొలి ఎడిషన్ జరగగా.. దుబాయ్ వేదికగానే 1995 వరకు ఏసీసీ తమ కార్యకలాపాలు నిర్వహించింది. అయితే రెండో ఎడిషన్నే (ఆసియాకప్ 1986) భారత క్రికెట్ జట్టు బహిష్కరించింది. శ్రీలంక జట్టుతో నెలకొన్న వివాదాల కారణంగా ఈ ఎడిషన్కు టీమిండియా దూరంగా ఉంది.భారత్తో ద్వైపాక్షి సంబంధాలు దెబ్బతినడంతో 1990-91 ఎడిషన్ను పాకిస్థాన్ బహిష్కరించింది. ఇరు దేశాల మధ్య యుద్ధం జరగడం.. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు నెలకొనడంతో 1993 ఎడిషన్ను పూర్తిగా రద్దు చేశారు. 1995లో మళ్లీ ఆసియాకప్ టోర్నీ నిర్వహించారు.అప్పటి నుంచి వరుసగా 1997, 2000, 2004, 2008, 2012, 2014, 2016, 2018, 2022లో ఆసియా కప్ నిర్వహించారు. రెండేళ్లకు ఒకసారి ఈ టోర్నీ జరగాల్సి ఉన్నా.. ఐసీసీ మెగా టోర్నీల కారణంగా కొన్ని ఎడిషన్స్ ఆలస్యంగా నిర్వహించారు. 2014 వరకు వన్డే ఫార్మాట్లో జరిగిన ఆసియాకప్పు 2016లో తొలిసారి టీ20 ఫార్మాట్లో నిర్వహించారు.
ఐసీసీ టోర్నీలకు అనుగుణంగా ఆసియాకప్ నిర్వహించాలని 2015లోనే ఏసీసీ నిర్ణయించింది. దాంతోనే 2016, 2022 టోర్నీలు టీ20 ఫార్మాట్లో జరిగాయి. ఈ ఏడాది మళ్లీ వన్డే ఫార్మాట్లో జరగనుంది.
ఇప్పటి వరకు జరిగిన 15 ఎడిషన్స్లో భారత్ అత్యధికంగా ఏడు సార్లు టైటిల్ గెలవగా.. శ్రీలంక 6 సార్లు ఛాంపియన్గా నిలిచింది. పాకిస్థాన్ మాత్రం రెండు సార్లు మాత్రమే విజేతగా నిలిచింది. ఇప్పటి వరకు మొత్తం 14 ఎడిషన్స్ ఆడిన భారత జట్టు.. అరంగేట్రం సీజన్ 1984తో పాటు 1988, 1990-91, 1995, 2010, 2016, 2018లో విజేతగా నిలిచింది. 15 ఎడిషన్స్ ఆడిన శ్రీలంక 1986, 1997, 2004, 2008, 2014, 2022 లో ఛాంపియన్గా నిలిచింది.
14 ఎడిషన్స్ ఆడిన పాకిస్థాన్ 2000, 2012 టైటిల్స్ గెలుచుకుంది. 14 ఎడిషన్స్ ఆడిన బంగ్లాదేశ్ మూడు సార్లు ఫైనల్ చేరి (2012, 2016, 2018)రన్నరప్తోనే సరిపెట్టుకుంది. ఆరంభంలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక మధ్యనే ఈ టోర్నీ జరగ్గా.. రెండో ఎడిషన్ నుంచి బంగ్లాదేశ్ బరిలోకి దిగింది. 2004లో హాంగ్కాంగ్, యూఏఈ టీమ్లో కూడా ఈ టోర్నీ భాగమవ్వగా.. ఈ ఏడాది నెపాల్ అర్హత సాధించింది. ఆసియాకప్కు ముందు క్వాలిఫికేషన్ టోర్నీ నిర్వహించి అందులోని విజేతలను ప్రధాన టోర్నీ ఆడేందుకు అనుమతిస్తున్నారు. మొత్తం 15 దేశాలు ఆసియా కప్ టోర్నీలో భాగమవ్వగా.. 6 జట్లు మాత్రమే ఆసియాకప్ ప్రధాన టోర్నీకి అర్హత సాధిస్తున్నాయి.అంతర్జాతీయ మ్యాచ్ల ఫలితాల ఆధారంగా 5 జట్లు నేరుగా ఈ టోర్నీకి అర్హత సాధిస్తుండగా.. మరో జట్టు క్వాలిఫికేషన్ టోర్నీలో విజేతగా నిలిచి క్వాలిఫై అవుతోంది. మరో 9 జట్లు క్వాలిఫికేషన్ టోర్నీలోనే వెనుదిరుగుతున్నాయి. ఒక్క శ్రీలంక మాత్రమే ఇప్పటి వరకు అన్నీ ఎడిషన్స్ ఆడింది.

స్టార్ స్పోర్ట్స్‌లో రాదు.. ఫ్రీగా ఎలా చూడాలంటే?

హైదరాబాద్: ఆసియాకప్ 2023 టోర్నీకి ముందు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా మూడు టీ20ల సిరీస్కు సిద్ధమైంది. డబ్లిన్ వేదికగా శుక్రవారం జరిగే తొలి టీ20తో ప్రారంభమయ్యే ఈ సిరీస్లో జస్ప్రీత్ బుమ్రా సారథ్యంలో టీమిండియా తృతీయ శ్రేణి జట్టు.. ఆతిథ్య ఐర్లాండ్తో అమీతుమీ తేల్చుకోనుంది. వెన్ను గాయంతో గతేడాదిగా ఆటకు దూరమైన జస్ప్రీత్ బుమ్రా.. ఈ సిరీస్తోనే రీఎంట్రీ ఇస్తున్నాడు. కీలక ఆసియాకప్, వన్డే ప్రపంచకప్ల ముందు బుమ్రాకు ఈ సిరీస్ మ్యాచ్ ప్రాక్టీస్గా ఉపయోగపడనుంది. రెండు మెగా టోర్నీల నేపథ్యంలో ఈ సిరీస్కు టీమిండియా కీలక ఆటగాళ్లు దూరంగా ఉన్నారు. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, టీ20 సారథి హార్దిక్ పాండ్యా, శుభ్మన్ గిల్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్లకు విశ్రాంతినిచ్చారు. ఐపీఎల్లో సత్తా చాటిన తెలుగు తేజం తిలక్ వర్మతో పాటు రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే, రింకూ సింగ్, రవి బిష్ణోయ్, ఆవేశ్ ఖాన్, ముకేష్ కుమార్లకు అవకాశం కల్పించారు. సీనియర్ వికెట్ కీపర్ సంజూ శాంసన్తో పాటు వాషింగ్టన్ సుందర్, ప్రసిధ్ కృష్ణలను కూడా ఎంపిక చేశారు. ఆగస్టు 18న తొలి టీ20, 20న రెండో టీ20, 23న మూడో టీ20 జరగనుంది. ఈ సిరీస్ ముగిసిన వెంటనే ఆసియాకప్కు ఎంపికైన ఆటగాళ్లు బెంగళూరు వేదికగా నిర్వహించనున్న ప్రాక్టీస్ క్యాంప్లో పాల్గొననున్నారు. రెండో రోజుల్లో ఆసియాకప్ బరిలోకి దిగే భారత జట్టును ప్రకటించనున్నారు.

ఆ ఇద్దరికి నో ఛాన్స్..

ఆసియా కప్ బరిలోకి దిగే భారత జట్టు ఇదే!

న్యూఢిల్లీ: ఆసియాకప్ 2023 టోర్నీకి రంగం సిద్ధమైంది. మరో 13 రోజుల్లో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. ఇప్పటికే ఈ టోర్నీలో పాల్గొనే జట్లన్నీ సన్నాహకాలు ప్రారంభించాయి. భారత సెలెక్షన్ కమిటీ మాత్రం ఇంకా జట్టును ప్రకటించలేదు. సీనియర్ బ్యాటర్లు కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ల రీఎంట్రీ కోసం ఎదురు చూస్తోంది. గాయాలతో గత నాలుగు నెలలుగా జట్టుకు దూరమైన ఈ ఇద్దరూ నేషనల్ క్రికెట్ అకాడమీలో ఫిట్నెస్ సాధించేందుకు శ్రమిస్తున్నారు. అయితే టీమిండియా మాజీ హెడ్ కోచ్, మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్లు మాత్రం ఈ ఇద్దరినీ జట్టుకు దూరంగా ఉంచాలని పరోక్షంగా సూచించారు. తాజాగా అధికారిక బ్రాడ్కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ చానెల్లో మాట్లాడుతూ.. ఆసియాకప్ బరిలోకి దిగే టీమ్కాంబినేషన్ను అంచనా వేసారు.ఈ ఇద్దరికి బదులు తిలక్ వర్మను జట్టులోకి తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.

ఐపీఎల్ హీరోలు పనికి రారు..

పొట్టి ప్రపంచకప్‌లో కోహ్లీని ఆడించాల్సిందే!

వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్ కప్లో పూర్తిగా కుర్రాళ్లతో కూడిన జట్టును ఆడించాలని బీసీసీఐ భావిస్తోంది. అయితే విరాట్ కోహ్లీ వంటి ప్లేయర్ ఈ టోర్నీలో కచ్చితంగా ఆడాలని టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ అంటున్నాడు.వచ్చే ఏడాది జూన్ 4 నుంచి 30 వరకు వెస్టిండీస్, యూఎస్ వేదికగా ఈ మెగా టోర్నీ జరుగుతుందన్న సంగతి తెలిసిందే. ఇలాంటి టోర్నీలో కోహ్లీ వంటి సీనియర్ ప్లేయర్ చాలా అవసరం అని బంగర్ అన్నాడు. గత టీ20 వరల్ కప్లో సెమీస్ చేరిన టీంలో కోహ్లీ కూడా ఉన్నాడు.ఆస్ట్రేలియా వేదికగా జరిగిన ఈ టోర్నీలో ఆరు మ్యాచుల్లో 296 పరుగులు చేసిన కోహ్లీ.. లీడింగ్ రన్ స్కోరర్గా టోర్నీ ముగించాడు. అతని సగటు 98.67 కాగా, స్ట్రైక్ రేట్ 136.41గా నమోదైంది. అయితే ఈ మెగా ఈవెంట్ తర్వాత సీనియర్లను టీ20ల్లో సెలెక్టర్లు ఎంపిక చేయలేదు.వర్క్ లోడ్ మేనేజ్మెంట్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవలే రోహిత్ శర్మ చెప్పాడు. అయితే వచ్చే పొట్టి ప్రపంచ కప్లో కూడా కోహ్లీని ఆడించాలని బంగర్ అంటున్నాడు. 'నూటికి నూరు శాతం కోహ్లీని ఆడించాలి. చివరి వరల్ కప్లో తను ఎలా ఆడాడో మర్చిపోకూడదు. వచ్చే ఏడాది అతన్ని వద్దనడానికి ఎలాంటి కారణం లేదు' అన్నాడు.'ఎమోషన్స్ చాలా హైలో ఉంటాయి.

చంద్రముఖి-2 నుంచి కీరవాణి సర్‌ప్రైజింగ్ న్యూస్

కొరియోగ్రాఫర్ కమ్ యాక్టర్ రాఘవా లారెన్స్ హీరోగా నటిస్తున్న చిత్రం చంద్రముఖి 2. పీ వాసు దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. కాగా ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి సంగీతంతో పాటు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారని తెలిసిందే. తాజాగా కీరవాణి ఆసక్తికర వార్త చెప్పి సినిమా కోసం వెయిట్ చేస్తున్న వారిలో మరింత జోష్ నింపారు. ఈ సినిమా కోసం కీరవాణి 10 పాటను కంపోజ్ చేశారట. బుధవారం చివరి వర్కింగ్ డే కావడంతో ఈ విషయాన్ని అందరితో పంచుకున్నారు. చంద్రముఖి 2 కోసం చివరి వర్కింగ్ డే. పీ వాసు సార్, లారెన్స్, లైకా ప్రొడక్షన్స్నో మెమొరబుల్ జర్నీ. మిగిలిన 9 పాటల విడుదల కోసం ఎదురుచూస్తున్నానని ట్వీట్ చేశారు కీరవాణి. ఇప్పుడీ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదల చేసిన స్వాగతాంజలి పాట నెట్టింట వ్యూస్ పంట పండిస్తోంది. చంద్రముఖి 2 నుంచి ఇప్పటికే కంగనా రనౌత్, రాఘవాలారెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్లు షేర్ చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని తమిళంతోపాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో సెప్టెంబర్ 15న గ్రాండ్గా విడుదల చేయనున్నారు. లైకా ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్తో తెరకెక్కి స్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన పోస్టర్లు, టైటిల్ లుక్ పోస్టర్ సినిమా పై క్యూరియాసిటీ పెంచుతున్నాయి.

నిధికి శుభాకాంక్షల వెల్లువ

మున్నామైఖేల్ సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్పై మెరిసింది హైదరాబాదీ ముద్దు గుమ్మ నిధి అగర్వాల్. సవ్యసాచి సినిమాతో తెలుగులో డెబ్యూ ఇచ్చింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ఈ సుందరి ప్రస్తుతం భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ హరిహర వీరమల్లులో ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చేస్తూ వెళ్తున్న నిధి అగర్వాల్ పుట్టినరోజు గురువారం. ఈ సందర్భంగా మూవీ లవర్స్, ఫాలో వర్లు, నెటిజన్లు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. హరిహర వీరమల్లులోని అందమైన లుక్ను నెట్టింట తెగ షేర్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ చిత్రంలో పంచమిగా కనిపించనుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి నాట్యం చేస్తున్న స్టిల్ను నిధి అగర్వాల్ షేర్ చేయగా.. సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. కొంతకాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న నిధి అగర్వాల్ ప్రస్తుతం పవన్ కల్యాణ్ సినిమాపైనే భారీ ఆశలు పెట్టుకుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద హిట్టయితే నిధి పాన్ ఇండియా స్థాయిలో స్టార్ డమ్ తెచ్చుకోవడం పక్కా అని చెబుతున్నారు ట్రేడ్ విశ్లేషకులు.

సొగసు చూడతరమా..

మనం సినిమా manamcinema

డ్రీమ్ గర్ల్ 2 బ్యూటీ అనన్యపాండే ఫొటోషూట్

బాలీవుడ్ యాక్టర్ చుంకీ పాండే కూతురుగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది అనన్యపాండే. కరణ్ జోహార్ కాంపౌండ్ నుంచి వచ్చిన స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 సినిమాతో సిల్వర్ స్క్రీన్ పై మెరిసింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో మెరిసిన అనన్య పాండే గతేడాది లైగర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలుకరించింది. అయితే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. ఆయుష్మాన్ ఖురానా టైటిల్ రోల్లో అనన్యపాండే ఫీ మేల్ లీడ్ రోల్లో నటించిన డ్రీమ్ గర్ల్ 2 ఆగస్టు 25న థియేటర్లలో సందడి చేయనుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆయుష్మాన్ అండ్ అనన్య టీం ప్రమోషన్స్లో బిజీగా ఉంది. ప్రమోషన్స్లో భాగంగా ఫొటో షూట్ సెషన్లో పాల్గొన్నది అనన్యపాండే. వైట్ షార్ట్ డ్రెస్‌లో హొయలు పోతూ కెమెరాకు ఫోజులిస్తూ.. నీ సొగసు చూడతరమా పాటను మరోసారి గుర్తుకు తెస్తోంది. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.
అనన్యపాండే మరో రెండు చిత్రాల్లో నటిస్తోంది. కామెడీ డ్రామా నేపథ్యంలో రాబోతున్న డ్రీమ్ గర్ల్ 2లో పరేశ్ రావల్, అన్నూ కపూర్, విజయ్ రాజ్, రాజ్ పాల్ యాదవ్, సీమా పహ్వా ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏక్తా కపూర్, శోభా కపూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత మీ సెల్ఫోన్ మళ్లీ రింగ్ అవుతుంది.. అంటూ డ్రీమ్ గర్ల్ వాయిస్ ఓవర్తో అందించిన రిలీజ్ అప్డేట్ ఇప్పటికే నెట్టింట్లో హల్ చల్ చేస్తోంది.

గాండీవధారి అర్జున సెన్సార్ పూర్తి

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తొలి పాన్ ఇండియన్ మూవీ మట్కా ఇటీవలే గ్రాండ్గా లాంచ్ అయింది. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నోరా ఫతేహి మరియు మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటిస్తున్నారు. వరుణ్ తేజ్ యొక్క గాండీవధారి అర్జున ఆగస్ట్ 25, 2023న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజా అప్డేట్ ఏమిటంటే, ఈ చిత్రం సెన్సార్ ఫార్మాలిటీలను విజయవంతంగా పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ యాక్షన్ థ్రిల్లర్‌కి యు/ఎ సర్టిఫికేట్ మంజూరు చేసింది. అయితే ఈ సినిమా రన్‌టైమ్‌ను ఇంకా వెల్లడించలేదు. ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సాక్షి వైద్య కథానాయికగా నటిస్తుండగా, వినయ్ రాయ్ విలన్‌గా నటించారు. నరేన్, రోషిణి ప్రకాష్, మనీష్ చౌదరి, అభినవ్ గోమతం, రవివర్మ, కల్పలత మరియు బేబీ వేదయిన్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మిక్కీ జె మేయర్ ఈ సినిమాకి సంగీతం అందించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.